www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
08.04.2024
సంపుటి:2 సంచిక: 178

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



### ఆశించిన ఫలితాలు రాకపోతే
# రాహుల్ తప్పుకోవాలి

- రాహుల్ పదేండ్లుగా ఏ సాధించారు
- అయినా తన పదవిని ఎందుకు త్యజించలేదు
- నేను చెప్పేది ప్రజాస్వామ్య బద్ధం కాదు
- అయినా సలహా ఇస్తున్నా
- ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆశించిన ఫలితాలు రాకపోతే రాహుల్ గాంధీ వెనక్కి తగ్గే ఆలోచన చేయాలని రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సూచించారు. ఆదివారం పీటీఐతో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ ఆచరణాత్మక ప్రయోజనాల కోసం పార్టీని నడుపుతున్నారని మిగతా 2లో

# జమ్ములో ఇన్నేండ్లు రాజ్యాంగం ఎందుకు అమలు చేయలేదు

### ఆర్టికల్ 370 పునరుద్ధరిస్తారా? ముస్లిం లీగ్ మేనిఫెస్టోలా .. కాంగ్రెస్ మేనిఫెస్టో
### కాంగ్రెస్ పార్టీవి బుజ్జగింపు రాజకీయాలు..
### రామమందిర ప్రాణప్రతిష్ఠకు కాంగ్రెస్ లీడర్లు ఎందుకు రాలేదు.. ప్రధాని నరేంద్ర మోడీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టోపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అది ముస్లిం లీగ్ మేనిఫెస్టో మాదిరిగానే ఉందని, బుజ్జగింపు రాజకీయాల కోసమే దాన్ని రూపొందించినట్లుగా కనిపించిందన్నారు. బిహార్‌లోని నవాడ జిల్లాలో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న మోదీ.. ఆర్టికల్ 370 రద్దుపై కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గే ఇటీవల చేసిన వ్యాఖ్యలపైనా మండిపడ్డారు. జమ్మూకశ్మీర్‌లో ఇన్నేళ్లు రాజ్యాంగాన్ని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.

''కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు చిన్న పదవిలో లేరు. ఆర్టికల్ 370కి రాజస్థాన్‌కు ఏం సంబంధమని ఆయన అన్నారు. ఇదీ 'తుక్‌డేతుక్‌డే' గ్యాంగ్ మనస్తత్వం. జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాడి అసువులు బాసిన బిహార్, రాజస్థాన్‌లకు చెందిన భద్రతా సిబ్బందిని అవమానించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. విపక్ష 'ఇండియా' కూటమికి చెందిన కాంగ్రెస్‌తోపాటు దాని మిత్రపక్షాలు రాజ్యాంగం గురించి మాట్లాడేందుకు ఈమధ్య చాలా ఉత్సాహం చూపుతున్నాయి. మరి బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని జమ్మూ కశ్మీర్‌లో ఎందుకు అమలు చేయలేదు? అది మో హయాంలోనే సాధ్యమైంది'' అని ప్రధాని పేర్కొన్నారు. అంతేకాకుండా త్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.

న్యాయపత్ర పేరుతో కాంగ్రెస్ ఇటీవల విడుదల చేసిన ఎన్నికల హామీలు ముస్లిం లీగ్ మేనిఫెస్టో మాదిరిగా ఉందని ప్రధాని మోదీ విమర్శించారు. అందులో బుజ్జగింపు రాజకీయాలే కనిపించాయన్నారు. ఇక అత్యంత ప్రజాదరణ కార్యక్రమాలపై కాంగ్రెస్‌కు ఎందుకంత కోపమో తెలియదన్న మోదీ.. ప్రజల విరాళాలతో నిర్మించిన అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికీ హాజరుకాలేదన్నారు. రామనవమి సమీపిస్తోందని.. వారి పాపాలను మరచిపోవద్దంటూ బిహార్ ఓటర్లకు ప్రధాని మోదీ గుర్తుచేశారు.





# కేజ్రీవాల్‌కి బిగ్ రిలీఫ్
### 2017 గోవా ఎన్నికల కేస్ కొట్టివేత



**విశాలభారతి,వెబ్ డెస్క్ :** ఎన్నికల సమయంలో నేతలు ఎన్నో రకాల విమర్శలు చేస్తూ ఉంటారు. అలాంటి సమయంలో కొన్నిసార్లు పొరపాటున చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతాయి. ఆ సమయంలో ప్రత్యర్థులు అదే అదనుగా అలాంటి వ్యాఖ్యలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడమే కాకుండా పోలీస్ కేసులు కూడా నమోదు చేస్తూ ఉంటారు. ఇక 2017 గోవా ఎన్నికల మిగతా 2లో

# మహిళలకు 2500 దిక్కులేదు

- లక్ష రూపాయలు ఎక్కడి నుంచి ఇస్తారు?
- తుక్కుగూడ సభ ఫెయిల్
- అవినీతి పాలనకు కాంగ్రెస్ గ్యారెంటీ
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** తెలంగాణలో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలు ఇచ్చిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. ఇప్పుడు మళ్లీ అవే హామీలతో దేశ ప్రజలను మోసం చేయాలని చూస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పంచన్యాయాలు తీసుకొచ్చింది ప్రజలను వంచించేందుకే అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తుక్కుగూడలో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ సభ విఫలమయ్యిందని అన్నారు. రాష్ట్రంలోని మహిళలకు మహాలక్ష్మి స్కీం కింద ఇస్తామన్న రూ.2500కే మిగతా 2లో

### రాష్ట్రంలో 14 కంటే
# ఎక్కువ సీట్లు గెలుస్తాం

- చామల కిరణ్ ను ఐదులక్షల మెజారిటీ తో గెలిపించండి
- బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదు
- పదేండ్ల పాలనలో ఒక్క ఇల్లు అయినా కట్టారా?
- ఆరువేల స్కూళ్లు మూతపడ్డాయి
- మూడు నెలల్లో 30వేల పోస్టులతో డీఎస్సీ ప్రకటించాం
- పొలంబాట పేరుతో మోసగాడు బయటకు వచ్చాడు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 14 సీట్ల కంటే ఎక్కువే గెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. పొలం బాట పేరుతో మోసగాడు బయటకు వచ్చాడని విమర్శించారు. పదేళ్లలో ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యాడన్నారు. బిడ్డ జైలుకు పోయి, ట్యాపింగ్. కేసు బయటకు రావడంతో కుటుంబమంతా ఎక్కడ జైళ్లకు పోతారన్న భయంతో ప్రజలను డైవర్ట్ చేయడానికే పొలం బాట పట్టారని విమర్శించారు. రైతులు అప్పుల పాలయి, కరువుతో చనిపోయారన్నది అవాస్తవమన్నారు. పంట ఎండిపోయిన వాటి లెక్కలు తీసి రైతులకు నష్ట పరిహారం అందిస్తామన్నారు. శవాల మీద పేలాలు ఏరుకోవడం కేటీఆర్, హరీష్ రావు మానుకోవాలని సూచించారు. 'నాడు పెట్రోల్ పోసుకొని అగ్గిపెట్టే దొరక్క మిగతా 2లో





# వందరోజుల అబద్ధాల పాలన
### ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కరీంనగర్ కదన కుతూహలం మే 13 వరకు కొనసాగాలని నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. కారు గుర్తుపై ఓటు వేసే వరకు ఇదే జోష్ ఉండాలన్నారు. కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన పార్లమెంటరీ యుద్ధ భేరీ సదస్సు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ మిగతా 2లో

### కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా
# లాస్య నివేదిత
### లాస్య నందిత మృతితో ఉప ఎన్నిక అనివార్యం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేసింది. దివంగత నేత సాయన్న కూతురు నివేదితను తమ అభ్యర్థిగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత చెల్లెలు ఈ నివేదిత. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మిగతా 2లో



### కాంగ్రెస్‌లో చేరిన
# తెల్లం వెంకట్రావు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పొంగులేటి
- ఖమ్మంలో బీఆర్ఎస్ జీరో
- త్వరలో మరికొందరు ఎమ్మెల్యేలు కూడా..

వివరాలు 2లో

# కాంగ్రెస్ పార్టీది ద్వంద్వ నీతి

- ఫిరాయింపులు ప్రోత్సహించబోమని మేనిఫెస్టో
- తెలంగాణలో ఇతర పార్టీల ఎమ్మెల్యేల చేరిక
- తెల్లం వెంకట్రావు చేరికపై కేటీఆర్ ఫైర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** కాంగ్రెస్ పార్టీ గెలిచేంత వరకు ఒకమాట మాట్లాడి, గెలిచాక ఇంకో మాట మాట్లాడుతోందని.. బీజేపీకి, కాంగ్రెస్ కు తేడా ఏంటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రాహుల్ గాంధీ మిగతా 2లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# కేజ్రీవాల్‌కి బిగ్ రిలీఫ్

**మొదటిపేజీ తరువాయి**

సమయంలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలు అప్పుడు తీవ్ర దుమారం రేపాయి. దీంతో ఆయనపై కేసు నమోదైంది. ఈ క్రమంలోనే తాజాగా విచారణ జరిపిన గోవాలోని మపుసా కోర్టు.. ఆ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసింది. దీంతో 2017 గోవా ఎన్నికల ప్రచారంలో భాగంగా కేజ్రీవాల్‌పై నమోదైన కేసులో ఆయనకు భారీ ఊరట లభించింది. 2017 లో గోవాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరపున అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ఓ భారీ బహిరంగ సభలో కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారానికి కారణం అయ్యాయి. అన్ని పార్టీలు, అభ్యర్థుల దగ్గర డబ్బులు తీసుకోండి.. కానీ ఓటు మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీ గుర్తు అయిన చీపురుకే వేయండి అని అరవింద్ కేజ్రీవాల్ ఆ బహిరంగ సభ నుంచి గోవా ఓటర్లకు సూచించారు. దీంతో కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై అప్పట్లో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ గోవా పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ వ్యాఖ్యలకు గాను ప్రజాప్రాతినిధ్య చట్టం, ఇండియన్ పీనల్ కోడ్ఐపీసీ సెక్షన్ 171 (ఇ) లో భాగంగా లంచానికి సంబంధించిన కేసు అరవింద్ కేజ్రీవాల్‌పై నమోదైంది. ఈ కేసుకు సంబంధించి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ గతేడాది నవంబర్‌లో అరవింద్ కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేశారు. 2017, 2022లో జరిగిన గోవా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పోటీ చేసింది. అయితే 2017లో ఒక్క సీటు కూడా గెలవలేకపోయినా ఆమ్ ఆద్మీ పార్టీ.. 2022 ఎన్నికల్లో మాత్రం రెండు సీట్లను గెలుచుకుంది. అయితే 2017 గోవా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నమోదైన ఈ కేసు విచారణ దాదాపు 7 ఏళ్లు సాగింది. చివరికి శనివారం కీలక తీర్పు వెల్లడించిన గోవాలోని మపుసా కోర్టు కేజ్రీవాల్‌పై దాఖలైన ఎఫ్ఐఆర్‌ను తిరస్కరించింది. ఇక ప్రస్తుతం ఢిల్లీ లిక్కర్ కేసులో భాగంగా అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేయగా.. ఆయన ప్రస్తుతం ఢిల్లీలోని తీహార్ జైలులో ఉన్నారు. జైలు నుంచే ఢిల్లీ పాలనా వ్యవహారాలను చూస్తున్నారు

# మహిళలకు 2500 దిక్కులేదు

**మొదటిపేజీ తరువాయి**

దిక్కులేదు.. ఇప్పుడు రూ. లక్ష ఇస్తామని మరో మోసానికి కాంగ్రెస్ తెరలేపిందని బీజేపీ ఎంపీ లక్ష్మన్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయమని చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని ఎద్దేవా చేశారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం అంతే ఉందని ఎద్దేవా చేశారు. అంబేద్కర్ పేరు చెప్పి మొసలి కన్నీరు కారుస్తుందని ధ్వజమెత్తారు. కుటుంబ పాలన, అవినీతి పాలనకు కాంగ్రెస్ గ్యారంటీ అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు బద్ధ వ్యతిరేకమని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# ఆశించిన ఫలితాలు రాకపోతే రాహుల్ తప్పుకోవాలి

**మొదటిపేజీ తరువాయి**

తెలిపారు. అయితే గత పదేళ్లలో కాంగ్రెస్‌కు విజయం అందించలేకపోయినప్పటికీ పక్కకు తప్పుకోవడం లేదా పార్టీ బాధ్యతలను పూర్తిగా మరొకరికి అప్పగించలేదని విమర్శించారు. కాగా, తన అభిప్రాయం ప్రకారం ఇది కూడా ప్రజాస్వామ్య విరుద్ధమని ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించారు. 'మీరు గత 10 సంవత్సరాలుగా విజయం సాధించకుండా అదే పని చేస్తున్నప్పుడు, విరామం తీసుకోవడం వల్ల నష్టమేమీ లేదు. ఐదేళ్ల పాటు మరొకరిని మీరు అనుమతించాలి. ఈ పని మీ అమ్మ చేసింది' అని అన్నారు. రాజీవ్ గాంధీ హత్యానంతరం రాజకీయాలకు దూరంగా ఉండాలని సోనియా గాంధీ నిర్ణయించిన సంగతిని ఆయన గుర్తు చేశారు. దీంతో 1991లో పీవీ నరసింహారావు ప్రధాని బాధ్యతలు చేపట్టారని అన్నారు.

మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మంచి నాయకుల ముఖ్య లక్షణం ఏమిటంటే, వారిలో ఏం లోపం ఉందో అన్నది వారికి తెలుసని, ఆ లోటును భర్తీ చేయడానికి వారు చురుకుగా వ్యవహరిస్తారని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. 'కానీ తనకు అన్నీ తెలుసని రాహుల్ గాంధీకి అనిపిస్తుంది. సహాయ అవసరాన్ని మీరు గుర్తించకపోతే ఎవరూ మీకు సహాయం చేయలేరు. తాను అనుకున్నది అమలు చేయగల వ్యక్తి తనకు అవసరమని ఆయన నమ్ముతాడు. అయితే అది సాధ్యం కాదు' అని అన్నారు. కాగా, కాంగ్రెస్ పార్టీ పతనం అంచునకు చేరిందన్న వాదనను ప్రశాంత్ కిషోర్ ఖండించారు. కాంగ్రెస్‌ను కేవలం పార్టీగా చూడకూడదని అన్నారు. 'దేశంలో దాని ప్రాతినిధ్యాన్ని ఎప్పటికీ ముగించలేం. అది సాధ్యం కాదు. కాంగ్రెస్ తన చరిత్రలో అనేకసార్లు అభివృద్ధి చెందింది, పునర్జన్మ పొందింది' అని అన్నారు. అయితే ప్రధాన ప్రతిపక్ష పార్టీ తన పనితీరులో, నిర్మాణాత్మక లోపాలతో బాధపడుతోందని తెలిపారు. వాటిని పరిష్కరించడం ఆ పార్టీ విజయానికి చాలా అవసరమని స్పష్టం చేశారు.

## కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా
# లాస్య నివేదిత

**మొదటిపేజీ తరువాయి**

ఆకస్మిక మరణంతో ఈ స్థానం ఖాళీ అయి ఉప ఎన్నిక అనివార్యమైంది.

### ఎర్రవెల్లిలోని ఫాం హౌస్ లో కేసీఆర్ చర్చలు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ ముఖ్యనేతలతో ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్‌లో ఆదివారం భేటీ అయ్యారు. వరంగల్ ఎంపీ స్థానంతో పాటు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపికపై పార్టీ కీలక నేతలతో కేసీఆర్ చర్చించారు. ఈ భేటీలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత (కంటోన్మెంట్) కుటుంబసభ్యులు హాజరయ్యారు.

### సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా తండ్రి, కూతురు మృతి

లాస్య నందిత 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో SC రిజర్వ్డ్ నియోజకవర్గమైన సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. సమీప ప్రత్యర్థి గణేష్ పై నందిత విజయం సాధించారు. లాస్య నందిత తండ్రి, జి. సాయన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా సేవలు అందించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో దురదృష్టవశాత్తూ ఫిబ్రవరి 2023లో సాయన్న మరణించారు. గత ఏడాది నవంబర్ నెలాఖరులో జరిగిన ఎన్నికల్లో ఇదే స్థానం నుంచి విజయం సాధించిన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో చనిపోవడం తెలిసిందే.

# వందరోజుల అబద్ధాల పాలన



**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కేసులకు బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ భయపడరని స్పష్టంచేశారు. కరీంనగర్ ఎంపీగా వినోద్‌కుమార్ గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఎందరో మహనీయుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో ఆత్మగౌరవంతో బతుకుతున్నామని చెప్పారు. పదేండ్ల నిజమైన పాలనకు.. వంద రోజుల అబద్ధాల పాలనకు యుద్ధం ఇది అని తెలిపారు. 100 రోజుల్లో 200 మంది రైతులు మరణిస్తే ముఖ్యమంత్రి ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధికి ఓటేయ్యాలని కోరారు. కరీంనగర్‌కు ఎంపీగా బండి సంజయ్ ఏం చేశాడో ప్రజలు ఆలోచించాలని సూచించారు. బీఆర్ఎస్ పాలనలోనే కరీంనగర్‌లో నిజమైన అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. వినోద్‌కుమార్ ఎంపీగా ఉన్నప్పుడే కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ తీసుకొచ్చారని గుర్తుచేశారు. గత ఎన్నికల్లో బండి సంజయ్‌ను ఎంపీగా గెలిపిస్తే.. కరీంనగర్‌కు పైసా తీసుకురాలేదని విమర్శించారు. వినోద్ కుమార్ మళ్లీ గెలిస్తే కరీంనగర్ నియోజకవర్గానికి నిధులు తీసుకొస్తారని చెప్పారు. ప్రశ్నించే గొంతు పార్లమెంటుకు వెళ్తేనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీది ద్వంద్వ నీతి

**మొదటిపేజీ తరువాయి**

చెప్పిందొకటి, చేసేది మరొకటని, కాంగ్రెస్ పార్టీది ద్వంద్వ నీతి అని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు కేటీఆర్. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీలు పార్టీకి గుడ్ బై చెప్పగా.. తాజాగా ఎమ్మెల్యేలు పార్టీని వీడుతున్నారు. తాజాగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి సమక్షంలో ఆదివారం హస్తం గూటికి చేరారు. బీఆర్ఎస్ పార్టీ నేతల్ని కాంగ్రెస్ లాక్కోవడంపై కేటీఆర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

### మేనిఫెస్టోలో చెప్పేదొకటి, చేసేది మరొకటి

కాంగ్రెస్ మేనిఫెస్టోలో రాజ్యాంగ పరిరక్షణ అనే చాప్టర్ 13 వ పాయింట్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒక పార్టీ లో గెలిచి ఇంకో పార్టీ కి వెళితే వెంటనే డిస్ క్వాలిఫై అయ్యే లా చట్ట సవరణ చేస్తాం అని చెప్పారు. కానీ తెలంగాణలో మాత్రం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకోవడంతో పాటు ఏకంగా కాంగ్రెస్ ఎంపీ టికెట్ కేటాయించిందని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# కాంగ్రెస్ లో చేరిన తెల్లం వెంకట్రావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదివారం గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వెంకట్రావుతో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు కీలక నేతలు కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరారు. కాగా, తెల్లం వెంకట్రావు పార్టీ మార్పుపై ఎప్పట్నుంచో ఊహాగానాలు వస్తున్నాయి. నిజానికి కడియం, దానం కంటే ముందు ఆయనే పార్టీ మారుతారనే ప్రచారం జరిగింది. అసెంబ్లీ ఎన్నికల రిజల్ట్ వచ్చిన కాసేపటికే రేవంత్, పొంగులేటితో భేటీ అయినట్లు వార్తలు కూడా వచ్చాయి. అనంతరం అదంతా అబద్ధమని తెల్లం స్వయంగా క్లారిటీ ఇచ్చారు. ఆ తర్వాత మంత్రులు జిల్లాకు వచ్చిన సందర్భంలో వారిని వ్యక్తిగతంగా కలిశారు. సీఎం రేవంత్ రెడ్డిని కూడా ఫ్యామిలీతో వెళ్లి మీట్ అయ్యారు

తుక్కుగూడ జనజాతర సభలో ఆయన పార్టీ మారుతారనే ప్రచారం జరిగింది. అయితే తాజాగా ఆయన కారు దిగి హస్తం గూటికి చేరుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు తెల్లం పొంగులేటి ప్రధాన అనుచరుడిగా ఉన్నారు. ఆయనతో పాటే గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న పొదెం వీరయ్యకు కాంగ్రెస్ టికెట్ కేటాయించటంతో తిరిగి బీఆర్ఎస్‌లో చేరి టికెట్ తెచ్చుకున్నారు. ఎన్నికల్లో వీరయ్యను ఓడించి బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు.

ఖమ్మం నుంచి ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కూడా అసెంబ్లీలో అడుగు పెట్టనివ్వనని ఎన్నికలకు ముందు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శపథం చేశారు. జిల్లాలో క్లీన్ స్వీప్ సాధిస్తామన్నారు. అయితే అనూహ్యంగా ఆయన అనుచరుడైన తెల్లం బీఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించాడు. మొత్తం 10 సీట్లకు గాను భద్రాచలం మినహా 9 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. తాజాగా తెల్లం కూడా కాంగ్రెస్‌లో చేరటంతో మంత్రి ఆనాడు చేసిన శపథం నెరవేరినట్లయింది.

# జేబు దొంగల్లా కాంగ్రెస్ రూలింగ్

- **కేసీఆర్ వస్తుంటే కాంగ్రెస్ లీడర్ల లాగులు తడుస్తున్నాయి**
- **కుర్చీని కాపాడుకొనేందుకు కష్టపడుతున్న మంత్రులు**
- **మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి**

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**



ఆరు గ్యారంటీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ వేదికగా కాంగ్రెస్ నేతలు మరో మోసానికి తెరలేపారని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నీటిమూటలని తేలిపోయిందన్నారు. కర్ణాటక, తెలంగాణలో చేసినట్టే ప్రజలందరికీ కాంగ్రెస్ దోఖా ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్పు కొత్తగా ఉంటుందని ప్రజలు భ్రమపడ్డారని 2014కు ముందు దుస్థితి వస్తుందని వాళ్లు అనుకోలేదని జగదీశ్ రెడ్డి అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని ఇవ్వలేదని మండిపడ్డారు. ఇప్పుడు మహిళలకు ఏడాదికి లక్ష ఇస్తామని మళ్లీ హామీ ఇస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నుంచి చేరిన వారిని పక్కన పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు నీతులు చెబుతున్నారని ఎద్దేవాచేశారు. రాహుల్‌గాంధీకి చిత్తశుద్ధి ఉంటే ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించాలని సూచించారు. బీఆర్ఎస్ నుంచి చేరిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని సవాలు విసిరారు. రైతుబంధు అడ్డుకోబోమని కేసీఆర్ చెప్పారని జగదీశ్ రెడ్డి అన్నారు. రైతుబంధు ఇవ్వకుండా ప్రభుత్వాన్ని ఎవరూ అడ్డుకోరని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే ముఖ్యమని కేసీఆర్ చెప్పారని అన్నారు. కేసీఆర్ వస్తుంటే కాంగ్రెస్ నేతలకు లాగులు తడిసినయ్ అని అన్నారు. అందుకే కేసీఆర్ వస్తున్నారని ప్రాజెక్టుల నుంచి నీళ్లు వదిలారని అన్నారు. లేవన్న నీళ్లు ఎట్ల వచ్చినయ్.. పనిచేయవన్న మోటార్లు ఎట్ల నడిచినయ్ అని ప్రశ్నించారు. పంటలు ఎండిన తర్వాత నీళ్లుస్తుంటే రైతులు నవ్వుకుంటున్నారని అన్నారు. ముందే నీళ్లు వదిలి ఉంటే పంటలకు నష్టం జరిగేది కాదని అభిప్రాయపడ్డారు. వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు కేసీఆర్ రేయింబవళ్లు కష్టపడ్డారని చెప్పారు. పదేండ్లు కష్టపడి వ్యవసాయాన్ని కేసీఆర్ నిలబెడితే.. మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. సాగర్‌లో నీటిమట్టం ఇంతకంటే తక్కువ ఉన్నప్పుడు కూడా నీళ్లు ఇచ్చామని చెప్పారు. వంద రోజుల్లో రాష్ట్రంలో వసూళ్లు చేసి ఢిల్లీకి కప్పం కడుతున్నారని విమర్శించారు. కుర్చీని కాపాడుకునేందుకు మంత్రులు కష్టపడుతున్నారని ఎద్దేవా చేశారు. మిల్లర్లు, క్రషర్ యజమానులు, కాంట్రాక్టర్ల దగ్గర వసూళ్లకు కష్టపడుతున్నారని అన్నారు. మిల్లర్ల దయదాక్షిణ్యాలపై రైతులను వదిలేశారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక ఉన్న ధర పోయిందని రైతులు బాధపడుతున్నారని అన్నారు. నిన్న తుక్కుగూడలో జరిగిన సభలో కాంగ్రెస్ నేతల మాటల్లో రైతుల ప్రస్తావనే లేదని మండిపడ్డారు. మంత్రులకు ఐపీఎల్ చూడటానికి ఉన్న ప్రాధాన్యం రైతులపై లేదని అన్నారు. జేబు దొంగలు, పగటి దొంగల్లా కాంగ్రెస్ దుర్మార్గపు పాలన ఉందని మండిపడ్డారు. 2014 కంటే ముందు ఉన్న ఆరాచకాలు అన్నీ మళ్లీ మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాట్లాడితే కేసులు పెడతాం.. జైలులో పెడతామని కాంగ్రెస్ నేతలు ఉడత ఊపులకు పోతున్నారని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏనాడైనా ఇలా కేసులు పెడతామని బెదిరించారా? అని ప్రశ్నించారు. ఎండిన పంటలకు తక్షణమే ఎకరానికి 25వేల చొప్పున పరిహారం అందించాలని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్‌కి విమర్శించే నైతిక హక్కు లేదు

## ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



బీఆర్ఎస్ పార్టీకి తమను విమర్శించే నైతిక హక్కు లేదని, గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను దారిలో పెడుతున్నామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. లోక్‌సభ ఎన్నికలలో రాష్ట్రంలో గులాబీ పార్టీ ఒక్క సీటు కూడా గెలవదని జోస్యం చెప్పారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన పెద్దపల్లి పార్లమెంటు ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, స్థానిక శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు, వినోద్, పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. మంత్రులు ఇద్దరు బీజేపీ, బీఆర్ఎస్‌లపై ధ్వజమెత్తారు. అనంతరం వంద రోజులు అయిందని హామీలు ఎప్పుడు అమలు చేస్తారని ఆరోపణలు చేస్తున్నారే గానీ, బీఆర్ఎస్ పార్టీ రెండు నెలలు తర్వాత పాలన మొదలు పెట్టారని ఆలోచించారా అంటూ మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 48 గంటల్లో పథకాలను ప్రారంభించిందని అన్నారు. గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను దారిలో పెడుతున్నామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోతే అప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీనే నిందించడం ఎంత వరకు సమంజసం అంటూ మంత్రి శ్రీధర్ అన్నారు. "అయ్యా కేసీఆర్ మీరు ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసి మా పైన రూ.7 లక్షల కోట్ల అప్పును మోపారు. ఆ అప్పుతో పాటు వడ్డీని కూడా మోపారు. కట్టడానికి మేము అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, ఇబ్బంది పడుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చే వాగ్దానాలు నిలబెట్టే ప్రయత్నంలో ఉన్నాము. రైతుకు ఏ విధంగా మేలు చేయాలో మీరు చెప్పాల్సిన అవసరం లేదు. ధాన్యం కొనుగోళ్లలో భారీ కుంభకోణం జరిగింది." శ్రీధర్ బాబు, ఐటీ శాఖ మంత్రి చెప్పారు.

# రాష్ట్రంలో 14 కంటే ఎక్కువ సీట్లు గెలుస్తాం





## కేసీఆర్ పై మంత్రి కోమటిరెడ్డి ఫైర్

**తుంగతుర్తి నియోజకవర్గం పర్యటనలో కేసీఆర్ పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శలు గుప్పించారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఫామ్ హౌస్ పరిమితమైన కేసీఆర్ ప్రజలను మోసం చేసేందుకు పొలంబాటతో వస్తుండని అన్నారు . శవాల మీద పేలాలు ఏరుకునే కెసిఆర్ కుటుంబ సభ్యుల మాటలు ప్రజలు నమ్మేస్థితిలో లేరని పేర్కొన్నారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అన్యాయాలపై విచారణ చేపట్టి వారిని జైలుకు పంపడం ఖాయం తెలిపారు. భువనగిరి పార్లమెంటు అభ్యర్థి 3 లక్షల నుంచి 5 లక్షల భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు.**

**మొదటిపేజీ తరువాయి**

పోవడంతో 20ఏండ్లు ఉన్న యువకులు బలిదానాలు చేసుకున్నారు. శవరాజకీయలు చేసి రైతుల జీవితాలతో అడుకోవద్దు. తెలంగాణలో కరువు వచ్చింది కేసీఆర్ చేసిన పాపల వల్లనే బీఆర్ఎస్ 7లక్షల కోట్ల దోపిడీ చేసి ఒక్క ఇల్లు కట్టలే. భద్రాద్రి రాముల వారి పాదాల సాక్షిగా జూన్ 4నుండి ఒక్కో నియోజక వర్గానికి 3500 ఇండ్లు ఇస్తున్నాం. రూ.50వేల కోట్లతో మూసి ప్రక్షాలన చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.

'2023 అసెంబ్లీ ఎన్నికలలో మందుల సామేలు గారిని ఏవిధంగానైతే తుంగతుర్తి ప్రజలు 50 వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించారో అదే విధంగా గత 15 సంవత్సరాలుగా ఎన్ఎస్ యు ఐ మరియు యూత్ కాంగ్రెస్ లలో అనునిత్యం పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి ,అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అత్యంత క్రియాశీలకంగా పనిచేసిన మన భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కూడా అదేవిధంగా ఐదు లక్షల భారీ మెజారిటీతో గెలిపించాలని తుంగతుర్తి ప్రజలకు భువనగిరి నియోజకవర్గం కార్యకర్తలు నాయకులు ప్రజలను కోరారు. కార్యకర్తలు ఇంటింటికి తిరిగి మన అయిదు గ్యారెంటీ ల గురించి వివరించండి ఈ 30 రోజులు కష్టపడండి హస్తం గుర్తుపై ఓటేయాలని ప్రచారం చేయండి చెప్పండి అని అన్నారు. 30 రోజులు మీరు కష్టపడండి 48 నెలలు మేము మీకు అండగా ఉంటాము అర్ధరాత్రి అయినా అపరాత్రి అయిన మీకు ఏ ఇబ్బంది కలిగిన మీ ముంగట ఉంటాము అని భరోసా ఇచ్చారు.అయిదు సంవత్సరాలు మీకు అండగా మేము ఉంటాము మీకు ఏ కష్టం వచ్చినా మంత్రిగా నేను వస్తాను ఎమ్మెల్యే సామెల్ గారు వస్తారు ఎంపీగా కిరణ్ కుమార్ రెడ్డి గారు వస్తారు మా జిల్లా నాయకులు వచ్చి ఆదుకుంటారు మీకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ లాగా దోచుకు తినే పార్టీ కాదు కాంగ్రెస్ పార్టీ అంటే ఆదుకునే పార్టీ పేద ప్రజలను ఆదుకోవాలని సోనియా గాంధీ గారు ఆనాడు ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించి పేద ప్రజలకు కడుపునింపారు అని గుర్తు చేశారు. ఈ 30 రోజులు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలను నాయకులను ప్రజలను కోరారు.

ఎన్నికల ముందు కాంగ్రెస్ కట్టిన ఔటర్ రింగ్ రోడ్డు రూ.7వేల కోట్లకు కమిషన్లు తీసుకొని అమ్ముకున్న కేసీఆర్. తెలంగాణ రూపు రేఖలు మార్చేలా ఔటర్ రింగ్ రోడ్డు ప్యారలాల్ గా రూ.30వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నాం. అందుకు సంబంధించిన టెండర్లు త్వరలో పిలుస్తున్నాం. నిజాంల 70ఏండ్లు తెలంగాణ పాలిస్తామని అనుకున్నారు కానీ తెలంగాణా ప్రజలు తెలివితో ఓడగొట్టారు. దక్షిణ తెలంగాణ లో 36స్థానాలకు 32 స్థానాలను గెలుచుకున్నాం.. ఖమ్మంలో 11స్థానాలు గెలుచుకున్నాం..ఇప్పుడు ఉన్న ఒకే ఒక్క ఎమ్మెల్యే కాంగ్రెస్ లో చేరారు. సూర్యాపేటలో ఇసుక అమ్ముకొని దోచుకున్నా సొమ్ముతో వచ్చిన డబ్బులతో జగదీశ్ రెడ్డి 3వేల ఓట్లతో గెలిచాడు..అది గెలుపే కాదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాను జగదీశ్ రెడ్డి నాశనం చేశాడు. జగదీశ్ రెడ్డి గెలిచిన పట్టించుకోవాల్సిన పని లేదు.. ఆయనకు తెలివి లేదు..బుర్ర లేదు..ఆయన రాజకీయ నాయకుడే కాదు. కృష్ణ జలాలను డబ్బులకు ఆశపడి సాగర్ జలాలతో గోదావరి నీటిని నింపుతామని పోతిరెడ్డిపాడు, మచ్చుమర్రి, రాయలసీమ ద్వారా జగన్ మోహన్ రెడ్డి నీటిని తీసుకపోయిండు. రూ.2వేల కోట్లు ఇస్తే పూర్తి అయ్యే ఎస్ ఎల్.బి.సి పూర్తి అయితే కరువు ఉన్న నీళ్లు వచ్చేవి. రూ.2లక్షల కోట్లతో కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. దక్షిణ తెలంగాణలోని ప్రాజెక్టులకు నిధులు ఎందుకు ఇవ్వలేదు, పాలమూరు, డిండి ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు. అందుకే దక్షిణ తెలంగాణలో బీఆర్ ఎస్ 40, 50వేల మెజార్టీ తేడాతో కాంగ్రెస్ గెలిచింది. రూ .3,300కోట్లతో ఎస్.ఎల్.బి.సి సొరంగం, బ్రాహ్మణ వెలిగంద ప్రాజెక్టు కోసం కేటాయించాము. రూ. 50వేల కోట్లతో మూసి ప్రక్షాళన చేసి నాలుగేండ్లల్లో సుందరంగా తీర్చి దిద్దుతాం. మూసి డ్రైనేజీ సపరేట్ చేస్తూ మూడు నెలల్లో ప్రక్షాళన పనులను మొదలు పెడుతాం. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని తుంగతుర్తి శాసనసభ నియోజకవర్గం అర్వపల్లి మండలం పరిధిలోని అడవివేముల గ్రామంలో గ్రామ దేవత అయిన శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమా ఆటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ మరియు భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మరియు జిల్లా నాయకులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# బీజేపీ మతాల మధ్య చిచ్చురాజేస్తుంది

- రాహుల్ గాంధీ మతాల సామరస్యత కాపాడుతున్నాడు
- ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి, విశాలభారతి:**

పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని పాలకుర్తి మండల కేంద్రంలోని భాషరత్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ.. పండుగలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని మానవాళి శ్రేయస్సు కోసం నెల రోజుల పాటు ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష పాటించడం అభినందనీయం అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ గారు మతసామరస్యం కోసం పాటుపడుతుంటే, బిజెపి పార్టీ మాత్రం మతాల మధ్య చిచ్చు పెడుతోందని వాపోయారు. ప్రస్తుత ఎలక్షన్ల అనంతరం తమ సమస్యలు దరఖాస్తు రూపంలో అందజేసినట్లయితే పరిష్కారానికి కృషి చేస్తానని ముస్లిం సోదరులకు సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, ఎర్రబెల్లి రాఘవరావు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కోయంబత్తూరులో అత్యాధునిక స్టేడియం ఏర్పాటు కృషి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



కోయంబత్తూరులో అత్యాధునిక క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చెప్పారు. సోషల్ మీడియా వేదిక ఎక్స్ (మాజీ ట్విట్టర్) వేదికగా రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీఆర్బీ రాజా ఈ విషయమై సీఎం స్టాలిన్‌కు విజ్ఞప్తి చేశారు. క్రీడలు, క్రికెట్ ఔత్సాహికుడిగా డీఎంకే ఎన్నికల మేనిఫెస్టోలో మరో హామీ జత పరుస్తున్నట్లు స్టాలిన్ తెలిపారు. కోయంబత్తూరులో అత్యాధునిక స్టేడియం ఏర్పాటు కృషి చేస్తామన్నారు.
మంత్రి టీఆర్బీ రాజా విజ్ఞప్తికి అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని ఎంకే స్టాలిన్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని క్రీడాకారుల్లో ప్రతిభను ప్రోత్సహించడానికి తమ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్ కట్టుబడి ఉన్నారన్నారు. చెన్నైలో ఇప్పటికే ఎంఏ చిదంబరం స్టేడియం ఉంది. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కోయంబత్తూరులో అంతర్జాతీయ ప్రమాణాలతో మరో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తామని సీఎం స్టాలిన్ హామీ ఇవ్వడం ఆసక్తికర పరిణామం.

# వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను బొందపెట్టారు

- రేవంత్.. గిగ్ ఉద్యోగత అంటే అర్థం చెప్పు
- కార్లు, హెలికాప్టర్లు వాడకుండా పాలన సాగించండి
- పాంచ్ న్యాయ్ కనపడని ఆత్మలాంటిది
- బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



యువ న్యాయ్ గ్యారెంటీ లో పొందు పరిచిన గిగ్ ఉద్యోగత అంటే ఎంటో సీఎం రేవంత్ రెడ్డికి అర్థం చెప్పాలని బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి ప్రశ్నించారు . రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ...రాహుల్ గాంధీని ఆదర్శంగా తీసుకొని ఇవాళ్టి నుంచి కార్లు, హెలికాప్టర్లు వాడకుండా కాలి నడకనే పరిపాలన సాగించాలని డిమాండ్ చేసారు . రైతులు ఆగం అవుతుంటే, ఉప్పల్ స్టేడియంలో క్రికెట్ చూసుకుంటా రేవంత్ రెడ్డి ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు . కాంగ్రెస్ పార్టీ శనివారం తుక్కుగూడలో విడుదల చేసిన మేనిఫెస్టో దిక్కుమాలిన మేనిఫెస్టో అని విమర్శించారు . రాహల్ గాంధీ ప్రకటించిన ఐదు న్యాయాలు కనపడని ఆత్మల లాంటివేనన్నారు . ఆరు గ్యారెంటీ లతో తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఇప్పుడు పంచ్ న్యాయ్ తో దేశ ప్రజలను మోసం చేసేందుకు సిద్ధం అవుతున్నారని ఆరోపించారు . రాహుల్ కు తల తోక తెలియకుండా మాట్లాడుతున్నారని తెలిపారు . వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను బొంద పెట్టారని తెలిపారు . వంద రోజుల్లో ఏం చేశారో ప్రజలకు చెప్పి రేవంత్ రెడ్డి ఓట్లు అడగాలని డిమాండ్ చేసారు . ఆర్టీసీ ఉచిత ప్రయాణంతో ఆర్టీసీ సంస్థ దివాలా తీసే పరిస్థితులున్నాయని తెలిపారు. ఆరు గ్యారెంటీ లను అమలు చేయనందుకు కాంగ్రెస్ నేతలకంతా సిగ్గుండాలని చురకలంటించారు . కేంద్ర ప్రభుత్వ సహాయం లేకుండా రేవంత్ రెడ్డి ఒక్క ఇల్లు కట్టి చూయించాలని ఆమె సవాల్ చేసారు . కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలపై రేవంత్ రెడ్డి ఓపెన్ డిబేట్ కు రావాలని డిమాండ్ చేసారు . కరోనా కష్ట కాలంలో ఆత్మ నిర్భర భారత్ తో ప్రతి పౌరుడికి మోడీ భద్రత కల్పించారని గుర్తు చేసారు . బీఆర్ఎస్ ,కాంగ్రెస్ లు కలిసి ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తే బీజేపీ ఊరుకునే ప్రసక్తి లేదన్నారు .ఆరు గ్యారెంటీలను అమలు చేసేంత వరకు వెంటాడుతామన్నారు . సచ్చిన బీఆర్ఎస్ ను ఎందుకు లేపుతున్నారో చెప్పాలని ఆమె రేవంత్ రెడ్డి ని నిలదీశారు .

# నేటి నుంచి తెలంగాణ ఈఏపీసెట్ అప్లికేషన్ల కరెక్షన్

**విశాలభారతి,వెబ్ డెస్క్:**

ఈఏపీసెట్ కు దరఖాస్తు చేసుకున్న విద్యారులకు అప్లికేషన్లలో ఏవైనా పొరపాట్లు ఉంటే ప్రిల్ 8నుంచి ఆన్లైన్లో సరిచేసుకునే సౌకర్యాన్ని జవహర్ లాల్ నెహ్రూ టెక్నోలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ కల్పించింది . ఏప్రిల్ 8 12వ తేదీవరకు తేదీవరకు యూనివర్సిటీ అధికారిక వెబ్ సైట్ లో విద్యార్థులు తమ అప్లికేషన్లను కరెక్షన్ చేసుకోవచ్చని యూనివర్సిటీ అధికారులు తెలిపారు . ఇందుకోసం దరఖాస్తుదారులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ నంబర్, అర్హత, పరీక్ష హాల్ టికెట్, పేమెంట్ ఐడీ, మొబైల్ నంబర్, పుట్టిన తేదీ వంటి అంశాలను దగ్గర పెట్టుకోవాలని సూచించారు . మే ఒకటవ తేదీ నుండి అడ్మిట్ కార్డు 2024 ని డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు .

# అబద్ధాలతో పవర్‌లోకి కాంగ్రెస్

- ఇప్పుడు ఒక్కహామీని అమలు చేయడం లేదు
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రం అప్పుల్లో ఉందని తెలియదా?
- ఆర్థిక పరిస్థితిపై అవగాహన లేకుండానే హామీలు ఇచ్చారా?
- రైతు బంధు సాయం ఎందుకు పెంచలేదు
- నాలుగువేల పింఛన్ ఏమైంది?
- వరికి బోనస్ ఎందుకు ఇస్తలేరు
- మల్కాజ్ గిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావాలనే ఏకైక లక్ష్యంతో మోస పూరిత హామీలు గుప్పించిందని, ఇప్పుడు వాటిని అమలు చేయకుండా ముఖం చాటేస్తున్నదని బీజేపీ నేత ఈటల రాజేందర్ మండిపడ్డారు. ఆదివారం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఈటల మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని పదే పదే ప్రచారం చేశారని గుర్తు చేశారు. అదే సమయంలో ఎన్ని అబద్ధాలు ఆడి అయినా అధికారంలోకి రావాలనే లక్ష్యంతో అడ్డగోలుగా హామీలు గుప్పించారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు అప్పుల్లో ఉన్న రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అమలు చేయగలమో లేదో అనే సోయి కూడా లేకుండా డిక్లరేషన్లు, మ్యానిఫెస్టోలో ఉచిత పథకాలు పొందుపరిచారని ఈటల మండిపడ్డారు. ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అవగాహన లేక హామీలు ఇచ్చారా? లేదా.. అవగాహన ఉండి కూడా ప్రజలను వంచించడానికి హామీ ఇచ్చారా?' అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని స్వయంగా రేవంత్ రెడ్డి చెప్పారని, రైతుబంధు పెట్టుబడి సాయం రూ.15 వేలకు పెంచుతామని, కౌలు రైతులకూ అందిస్తామని చెప్పారని, ప్రతి పంటకు రూ.500 బోనస్ ఇస్తామన్నారని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు పడ్డట్టే మహిళలకు ప్రతి నెల ఒకటో తేదీన రూ.2500 ఖాతాలో వేస్తామన్నారని, పెన్షన్ రూ.4వేలకు పెంచుతామన్నరని.. ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. మాట మార్చడం సీఎం రేవంత్ రెడ్డికి కొత్తేం కాదన్నారు. ఆయన ఇటీవల ప్రధాని మోదీ తమ పెద్దన్న అని చెప్పారని, ఇప్పుడు మాట మార్చి మోదీకి ఎందుకు ఓటెయ్యాలె అని ప్రశ్నిస్తున్నారని ఈటల పేర్కొన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణంతో బస్సుల్లో స్థలం సరిపోవడం లేదన్నారు. కొత్త బస్సులు ఎందుకు వేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో చాలాకాలం తర్వాత ప్రజలు నీళ్లకోసం పరితపించి, పంటలు ఎండిపోయి, పొలాలను పశువులకు వదిలే పరిస్థితి వచ్చిందని, దీనికి ఎవరు కారణమో సీఎం సమాధానం చెప్పాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్‌లో చేరితే.. కాంగ్రెస్‌లో అన్ని పదవులు అనుభవించి, చివరి దశలో ఇప్పుడు పార్టీ మారారంటూ సీఎం రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడారని గుర్తు చేశారు. మరి ఇప్పుడు కేశవరావును, కడియం శ్రీహరిని ఎందుకు చేర్చుకున్నారని ప్రశ్నించారు. తనను కాంగ్రెస్‌లో అవమానిస్తున్నారంటూ కేశవరావు బీఆర్ఎస్‌లో చేరారన్నారు. ఆయనకు పార్టీలో కీలక పదవి, ఎంపీ సీట్‌తోపాటు ఆయన కుమారుడికి కూడా పదవి ఇచ్చారని, బిడ్డను హైదరాబాద్ మేయర్‌ను చేశారని గుర్తు చేశారు.



# భాగ్యనగరం నుండి భద్రాచలం సగర సంఘం మహా పాదయాత్ర

- జెండా ఊపి ప్రారంభించిన సగర ప్రముఖులు
- ఇకనుంచి ప్రతి యేటా పట్టువస్త్రాలు సమర్పణ
- రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో పది రోజుల పాటు కొనసాగనున్న యాత్ర

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** భాగ్యనగరం నుండి భద్రాచలం వరకు తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రాంభమైంది. తమ కుల గురువైన భగీరథుని వంశస్థుడైన శ్రీరాముడి కళ్యాణ వేడుకకు తమ జాతి నుండే ఇకపై ప్రతి యేటా ఆనవాయితీగా పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను సమర్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈనెల 17న భద్రాచలంలో జరగనున్న సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలతో పాటు ముత్యాల తలంబ్రాలను ఆదివారం నగరంలోని కర్మన్ ఘాట్ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రగా తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర సగర యువజన సంఘం అధ్యక్షుడు మర్క సతీష్ సగరల ఆధ్వర్యంలో సగరులు చేపట్టిన పాదయాత్రను సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, బోన్స్ వానదేశ కౌన్సిలర్, హర్యానా రాష్ట్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది ఉదయ్ సాగర్, టి.యూ.డబ్లు.జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సగర ఆత్మగౌరవభవన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సాగర్, స్పెషల్ గ్రేడ్ అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు సగర లు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షట్ చక్రవర్తులలో ఒకరైన సగర చక్రవర్తి వారసుల్లో దిలీపుడు, అంశుమంతుడు, భగీరథుడి అనంతరం దశరథుడు, శ్రీరాముడు ఇలా సగర వారసత్వం ముందుకు సాగిందని అలాంటి ఇక్ష్వాకుల వంశాంకురమైన శ్రీరాముడి కళ్యాణానికి ప్రతి యేటా ఇకపై సగర సంఘం ఆధ్వర్యంలో పట్టు పీతాంబరాలతో పాటు ముత్యాల తలంబ్రాలు పంపించే ఆనవాయితీకి సగర సంఘం శ్రీకారం చుట్టడం గొప్ప విషయం అని కొనియాడారు. రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ శ్రీరాముడి వారసులుగా, సగరులుగా జీవనం సాగిస్తున్న తాము తమ కుల దైవమైన శ్రీరాముడి కళ్యాణానికి ఇక ప్రతి ఏటా పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను ఆనవాయితీగా పంపిస్తామని, మొట్టమొదటి సారి కాబట్టే తాము పాదయాత్రగా తరలి వెళ్లి సమర్పించనున్నట్లు వివరించారు. పది రోజుల పాటు సాగే ఈ పాదయాత్రలో ఎక్కడికి ఆక్కడ సగరులు పాల్గొని విజయవంతం చేస్తారని వివరించారు. రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు సురేష్ సగర మాట్లాడుతూ గతంలో సగర సంఘం ఆధ్వర్యంలో తాము అయోధ్య వరకు పాదయాత్ర చేసిన చరిత్ర ఉన్నదని, ఇప్పుడు భద్రాచలం వరకు కూడా ఇదే తరహా పాదయాత్రతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, ముఖ్య సలహాదారులు ఆర్. బి ఆంజనేయులు సగర, మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, రాష్ట్ర సంఘం నాయకులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బీబీ పాటిల్ సమక్షంలో జహీరాబాద్ లో భారీ చేరికలు

- మోడీని బలపరుద్దాం
- బీబీ పాటిల్ ను గెలిపిద్దాం
- ఇంటింటి ప్రచారంలో బీబీ పాటిల్ కు మంగళ హారతులతో స్వాగతం
- ప్రజా గొంతుకను గెలిపించుకుందాం
- ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి

**జహీరాబాద్,విశాలభారతి:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ప్రచారం ఊపందుకుంది. ఆయన చేపట్టిన ప్రచారం కార్యకర్తల్లో నూతన ఉత్తేజని నింపింది. అంతకుముందు జహీరాబాద్ పట్టణం మహీంద్రా కాలనీ లో ఇస్కాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన హరినామ నగర సంకీర్తన కార్యక్రమంలో ఎంపి బీబీ పాటిల్ పాల్గొన్నారు. అనంతరం వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకొని భగవత్ గీత ఆలాపన సంకీర్తన ప్రవచనం కార్యక్రమం పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని శాంతినగర్ కాలనీలో మార్నింగ్ వాకింగ్ లో పాల్గొన్న ఎంపి బీబీ పాటిల్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారం కు ప్రజలు అడుగడుగున నీరాజనం పలికారు. మహిళలు హారతులతో స్వాగతం పలుకుతూ బిబి పాటిల్ ను స్థానికులు ఘనంగా సన్మానించారు. అనంతరం బీజేపీ కార్యాలయంలో జహిరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం మండలాల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీబీ పాటిల్ మాట్లాడుతూ దేశంలో మూడవ సారి బీజేపీ ప్రభుత్వం రాబోతుందని, ఈ సారి జహీరాబాద్ ను మరింత అభివృద్ధి చెందాలంటే భారీ మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పాలన అంటేనే అవినీతి అని బిజెపి తోనే దేశ అభివృద్ధి సాధ్యం అని తెలిపారు. ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా గొంతుక బీబీ పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించి జహీరాబాద్ పార్లమెంట్ సీటును మోడీకి బహుమతిగా ఇద్దామని అన్నారు. బీబీ పాటిల్ సమక్షంలో నియోజకవర్గం లో వివిధ మండలాలకు చెందిన 300 మంది బీబీ పాటిల్ సమక్షంలో బీజేపీ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**ఆహ్వానం పత్రికను ఆవిష్కరించిన ఎంపీ**

శత రుద్రాభిషేకం పూర్వక సహస్రకుంభాభిషేకం, మహా పాదపూజ మహోత్సవ శుభ ఆహ్వానం పత్రికను ఎంపీ బీబీ పాటిల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, హనుమంత్, బద్దం మహిపాల్ రెడ్డి, ఉమాకాంత్ పాటిల్, బిజెపి నాయకులు రవి కుమార్ గౌడ్, గోదావరి అంజి రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సతీష్ కుమార్, బీజేపీ ముఖ్యనాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి

- రామిడి విజయ కుమార్ రెడ్డి.

**విశాలభారతి,కీసర** : కీసరలో ఆదివారం కళ్యాణ మండపంలో లయన్స్ క్లబ్ వారి సహకారంతో కీసర మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామీడి విజయ్ కుమార్ రెడ్డి మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు.ఈ మెగా హెల్త్ క్యాంపులో నగరంలోని మూడు హాస్పిటల్స్ కలిసి కీసరలో పేద ప్రజల కోసం హెల్త్ క్యాంపు నిర్వహించారు.గ్రామంలోని ప్రజలు ఈ హెల్త్ క్యాంప్ లో బిపి,షుగర్,కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ సంధర్భంగా రామిడి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి హెల్త్ క్యాంపుకు ప్రజలు వచ్చి తమ ఆరోగ్య సమస్యలపై డాక్టర్స్ ని అడిగి తెలుసుకొని వైద్య పరీక్షలు చేయకుంటే బాగుంటుంది అని అన్నారు.ఇలాంటి హెల్త్ క్యాంపులు గ్రామంలో ఏర్పాటు చేయడానికి నాకు సహకారం చేసిన లయన్స్ క్లబ్ వారికి కృత్ఞతలు తెలిపారు.ప్రజలు మళ్ళీ ఇలాంటి హెల్త్ క్యాంపులు కావాలి అంటే కాలనీల వారీగా కూడా ఏర్పాటు చేస్తాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి,కీసర మాజీ వార్డు సభ్యురాలు రా స్వప్న విజయ్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు నల్ల మధుసూధన్ రెడ్డి,మచ్చని జంగయ్య యదువ్,బి అర్ ఎస్ నాయకుడు శీలం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# దీకొండ తిరుపతికి స్వరమాధురి ఉగాది నంది పురస్కారం

- విద్యా సామజిక రంగాల్లో విశేష సేవాలు

**సికింద్రాబాద్, విశాలభారతి:**

సోషియాలజీ డిపార్ట్ మెంట్ నిజాం కళాశాల ఇంచార్జ్ హెడ్ డాక్టర్ దీకొండ తిరుపతి స్వరమాధురి ఉగాది నంది పురస్కారాన్ని అందుకున్నారు. చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సర 2024 స్వరమాధురి ఉగాది నంది పురస్కార బహుకరణ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకులాభరణం కృష్ణ మోహన్ రావు చేతుల మీదుగా డాక్టర్ దీకొండ తిరుపతి స్వరమాధురి ఉగాది నంది పురస్కారాన్ని అందుకున్నారు. ఒకవైపు సమాజసేవలో మరోవైపు విద్యారంగంలో అధ్యాపకునిగా పనిచేస్తూ ఓయూ నుంచి డాక్టరేట్ పట్టా సాధించినందుకు గాను, ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దుతున్నందుకు గాను డాక్టర్ దీకొండ తిరుపతికి ఈ అవార్డు ను అందజేస్తున్నట్లు "స్వరమాధురి" సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు సాయి పావని తెలిపారు.
కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రంగంపేట గ్రామానికి చెందిన దీకొండ కిష్టయ్య, గౌరవ్వ దంపతుల కుమారుడు డాక్టర్ దీకొండ తిరుపతి. ఓయూ నుంచి ఎంఏ తెలుగు, తెలుగు పండిట్, ఎంఏ సోషియాలజీ, పీహెచ్డీ కోర్సులను డాక్టర్ దీకొండ తిరుపతి పూర్తి చేశారు. ఓయూ సోషియాలజీ విభాగంలో 2006 నుంచి 11 వరకు యు జి సి కి చెందిన ఆశిష్ ప్రాజెక్టులో రీసెర్చ్ ఫెలో గా పని చేశారు. 2010 నుంచి 12 వరకు ఓయూ ఆర్ట్స్ కళాశాల సోషియాలజీ విభాగంలో పార్ట్ టైం లెక్చరర్ గా పనిచేశారు. 2012 నుంచి నిజాం కళాశాల సోషియాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు.ఇదే విభాగానికి ప్రస్తుతం ఇన్చార్జ్ హెడ్ గా కూడా ఉన్నారు. నిజాం కళాశాల ఈక్వల్ అపోర్చునిటీ సెల్ కోఆర్డినేటర్ గా కూడా పనిచేస్తు వివిధ పోటీ పరీక్షల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. "ఆరిజిన్, ఐడియాలజీ, ఎంపవర్మెంట్ ఆఫ్ వీకర్ సెక్షన్స్ ఏ స్టడీ ఆఫ్ బి ఎస్ పి ఇన్ ఉత్తరప్రదేశ్" అనే అంశంపై తన పరిశోధనను పూర్తి చేసినందుకు గాను 2012లో దీకొండ తిరుపతికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రకటించింది. ఓయూ దూరవిద్య కేంద్రంలో విసిటింగ్ ఫ్యాకల్టీగా కూడా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పలు గ్రూప్స్ పోటీ పరీక్షలకు సంబంధించి సామాజిక శాస్త్ర తరగతులను కూడా బోధిస్తున్నారు.ఇంతకుముందు డాక్టర్ దీకొండ తిరుపతి ఓయూకు చెందిన ఏ హాస్టల్, బి హాస్టల్, ఈ2 హాస్టల్స్ కు వార్డెన్ గా కూడా పనిచేశారు.వివిధ జాతీయ అంతర్జాతీయ సదస్సులకు హాజరై పరిశోధన పత్రాలను సమర్పించారు.జాతీయ అంతర్జాతీయ రీసెర్చ్ జర్నల్సులలో పరిశోధన వ్యాసాలను ప్రచురించారు. పలు దినపత్రికలకు సామాజిక అంశాలపై వ్యాసాలను రెగ్యులర్ గా రాస్తున్నారు. సామాజిక న్యాయ సాధన ఉద్యమాల్లో యాక్టివ్ గా పాల్గొంటూ ఎంతోమంది వ్యక్తులను చైతన్యం చేస్తున్నందుగాను ఇంతకుముందు న్యూఢిల్లీ వారిచే దళితరత్న అవార్డును కూడా డాక్టర్ దీకొండ తిరుపతి అందుకున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
4
సోమవారం,
08.04. 2023
హైదరాబాద్

# హనుమాన్ దేవాలయానికి విరాళం



**సైదాపూర్, విశాల భారతి:** మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణం కోసం ఆరేపల్లి గ్రామానికి చెందిన బాగోతం వెంకటయ్య రూ.10016 ఇచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు అబ్బిడి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటయ్య, అతని కుటుంబ సభ్యులకు ప్రసన్నాంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని అన్నారు.



# జోరుగా స్వచ్ఛ కాలనీ కార్యక్రమం

**ఆర్మూర్, విశాల భారతి.** ఆర్మూర్ జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రెండు గంటలు అనే నినాదంతో నిర్వహిస్తున్న స్వచ్ఛ కాలనీ సమైక్య కాలనీ కార్యక్రమం 41 వ వారం ఉత్సాహంగా జరిగింది. కాలనీ అభివృద్ధి కమిటి అద్వర్యంలో ఈ ఆదివారం కాలనీ లోని రోడ్డు నెంబర్ 1 లో ఉత్సాహంగా శ్రమదానం నిర్వహించారు. ముళ్ళ పొదలను, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోసికొండ అశోక్ మాట్లాడుతూ 41 వారాలుగా స్వచ్ఛ కాలనీ సమైక్య కాలనీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ అన్ని కాలనీలకు ఆదర్శంగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు సాయిబాబాగౌడ్, అభివృద్ధి కమిటి ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అద్యక్షుడు గోసికొండ అశోక్, ఆలయ కమిటి అద్యక్షుడు పుప్పాల శివరాజ్ కుమార్, కాలనీ కోశాధికారి సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు సుంకే శ్రీనివాస్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్లపై సస్పెండ్ వేటు..



**వనపర్తి, విశాల భారతి:** బిఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణ ఉల్లఘించినందుకు నలుగురు కౌన్సిలర్ లను పార్టీ సస్పెండ్ చేయడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్ తెలిపారు. ఇతరతర కారణాలవల్ల ఎలాంటి సమాచారం లేకుండా బిఆర్ఎస్ కౌన్సిలర్లు చేసిన తప్పిదలకు చర్యలు తప్పవని వారు పేర్కొన్నారు. సస్పెండ్ చేసిన వారిలో మంజుల (28వ వార్డు), మెగావత్ శాంతి ( 5వ వార్డ్), లక్ష్మీ దేవమ్మ ( 27వ వార్డు), అలివేలు (12 వ వార్డ్ )చెందిన కౌన్సిలర్లను పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు సస్పెండ్ చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు.



# ప్రజల పక్షాన నిలబడటానికి బాజిరెడ్డిని గెలిపించండి

- **ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,**
- **ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**

**బాల్కొండ, విశాల భారతి:** 14 ఏండ్ల పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ 10 ఏండ్లలో అనేక రంగాలలో అగ్రగామిగా నిలిపాడని చెప్పినవి, చెప్పని అనేక హామీలు ఒక పద్ధతి ప్రకారం అమలు చేసారని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మోర్తాడ్ లలిత గార్డెన్ లో జరిగిన మోర్తాడ్, కమ్మర్ పల్లి, ఏర్గట్ల మండలాల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అలవి కానీ హామీలు ఇచ్చి ప్రజలను ఏమార్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు. పసుపు బోర్డ్, ఎర్రజొన్నల మద్దతు ధర విషయంలో పోయిన ఎంపీ ఎన్నికల్లో కవితకి ప్రజలు శిక్ష వేశారు. మరి ఇక్కడ ఎంపీగా గెలిచి, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి కూడా 5 రోజుల్లో పసుపు బోర్డ్ తెస్తా అన్న అరవింద్ 5 ఏండ్లు అయిన తెలేదు మరి ఆయనకు ఓటు ఎందుకు వేయాలి అని అన్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ సమస్యలు వస్తే వెనక్కి పోయేవాడు కాదు ఫైటర్ అని ఎమ్మెల్యే అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచడానికి, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ప్రజల పక్షాన నిలబడటానికి ఎంపీగా బాజిరెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తనకు బాల్కొండ నియోజకవర్గం నుండి మంచి మెజారిటీ ఇవ్వండని కోరారు.




# కాంగ్రెస్ పార్టీలోకి వలసలు

- **ఎంపీటీసీ, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ చేరిక**

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలం సోన్ పేట్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ గోలి ప్రకాష్,మాజీ ఉపసర్పంచ్ రమేష్,మాజీ ఎంపిటిసి బాబు,పులి గంగాధర్, చిన్నయ్య బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగస్వామ్యమై రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని పార్టీలో చేరిన వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మెండోరా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ అనైతిక రాజకీయాలను మానుకోండి

- **బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ**




**వనపర్తి, విశాల భారతి::** బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పార్టీ ఫిరాయింపులు చేస్తూ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు కట్టబెట్టడం అనైతిక రాజకీయాలకు ప్రోత్సహించడమేనని బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ అన్నారు. బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు ఆధ్వర్యంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకై బీఆర్ఎస్ కాంగ్రెస్ కుమ్మకు రాజకీయాలు, రోడ్ల విస్తరణ పై పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. గత నాలుగు మాసాలుగా చైర్మన్, వైస్ చైర్మన్ మార్పు విషయంలో జుగుప్సాకరమైన రీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల రాజకీయాలను పట్టణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు.

బిఆర్ఎస్ చైర్మన్ వైస్ చైర్మన్ హయాంలో అవినీతి జరిగిందని పదేపదే ఆరోపణలు, ఆందోళనలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా బిఆర్ఎస్ కౌన్సిలర్లను పార్టీలో చేర్చుకొని చైర్మన్, వైస్ చైర్మన్ గా ఎన్నిక చేయడంలో అంతర్యం ఏమిటని అన్నారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వనపర్తి పట్టణాన్ని అభివృద్ధిలో పరిగెత్తిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మెగారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి వనపర్తి పట్టణంలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల విస్తరణ మూలన పడేశారని అన్నారు. రోడ్ల విస్తరణ బాధితులకు ప్రభుత్వ నిబంధన ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వం స్పందించకపోతే భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా పార్టీ తరపున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేయనున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర రెడ్డి, పి.విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, మండల అధ్యక్షులు నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజల పక్షాన పోరాడే వ్యక్తి కామ్రేడ్ జాంగిర్

- **కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్ కుమార్**

**చౌటుప్పల్, విశాలభారతి**: భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా సిపిఎం పార్టీ నుండి పోటీ చేస్తున్న కామ్రేడ్ జహంగీర్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని దండ హిమబిందు అరుణ్ కుమార్ కోరారు. ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా వారు తెలయజేస్తూ.. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కాంగ్రెస్, బి ఆర్ యస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు. ఎవరు కూడా ప్రజల్లో ఉండరని. ప్రజలతో గాని ప్రజా సమస్యల పైన పోరాడిన చరిత్ర గాని వారికి లేదన్నారు. కేవలం ధన అహంకారంతో అధికారం కోసం తాపత్రయ పడుతున్నారని. రోజుకో పార్టీ మారి పూటకో మాట మాట్లాడే ఇలాంటి అభ్యర్థులను ప్రజలు నమ్మకూడదని నిరంతరం ప్రజల పక్షాన పోరాడి ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యలే తన అజెండాగా మార్చుకొని ప్రజల కోసం పనిచేస్తున్న కామ్రేడ్ జాంగిర్ ని ప్రజలు ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.




# పద్మశాలీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసాం

- **ఎంపీ అర్వింద్**

**బాల్కొండ, విశాల భారతి:** పద్మశాలీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసామని ఎంపీ అర్వింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా పద్మశాలి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మార్కండేయ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీకి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ పిలుపునిచ్చారు.60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. 50 ఏళ్లు రాజకీయాల్లో ఉన్న జీవన్ రెడ్డి పద్మశాలీలను ఇంకా అభివృద్ధి చేస్తా అంటున్నారని, ఒక దఫా ఎంపీగా ఐదేళ్లు ఉన్న తాను పద్మశాలి సమాజానికి పార్లమెంట్ పరిధిలో ఇప్పటివరకు 1.8 నుండి రెండు కోట్ల వరకు నిధులు మంజూరు చేశానని అన్నారు. గత నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో నలుగురు పద్మశాలి బంధువులకు టికెట్లు ఇచ్చి ముగ్గురిని గెలిపించుకున్నామన్నారు. ఇటు రాజకీయంగా, నిధుల పరంగా పద్మశాలీలకు తగు ప్రాధాన్యత ఇచ్చినామని,భవిష్యత్తులో కూడా ఇదే విధంగా పద్మశాలీలకు అండగా ఉంటామని ఎంపీ అర్వింద్ అన్నారు.



# తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సహాయం

**మందమర్రి టౌన్, విశాల భారతి;** తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన ఓజ్జ హార్దిక్(7), కార్తీక్(5) చిన్నారులకు మందమర్రి పట్టణ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆదివారం 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ సమీపంలో నివాసం ఉండే ఓజ్జా భూమక్క ఇటీవల మరణించగా గతంలోనే ఆమె భర్త ప్రమాదవశాత్తు మరణించడంతో చిన్నవయస్సులోనే వారి ఇరువురు పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలారు. వారి కుమారులైన హార్దిక్, కార్తీక్ లకు మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని తెలిపారు. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# నల్ల నీళ్లతో దురదలు

- **గ్రామస్తులు ఆందోళన**
- **తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం**

**సైదాపూర్, విశాల భారతి:** కలుషితమైన మంచి నీటితో నానా ఇబ్బందులు పడుతున్నామని, నల్ల నీళ్లతో స్నానం చేస్తే దురద పెడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సోమారం గ్రామ పరిధిలోని గర్రెపల్లిలో ఉన్న మంచినీటి బావిలో త్రాగునీరు కలుషితమైందని, వెంటనే అట్టి బావిలో ఉన్న పుడకతీతను పూర్తిగా తొలగించి తమకు త్రాగునీరు అందించాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు. 2014లో కొత్తగా నిర్మించిన మంచినీటి బావిలో సైడ్ బోర్లు వేసిన మరుసటి నుంచే వర్షాకాలం ప్రారంభం కావడం, ప్రస్తుతం నీళ్లు అడుగంటి పోవడంతో నీరు కలుషితమైందన్నారు. గర్రెపల్లెకు కనీసం మిషన్ భగీరథ వాటర్ కూడా రావడం లేదని దీంతో తాము త్రాగునీటికి నానా ఇబ్బందులు పడుతున్నామని మహిళలు పేర్కొన్నారు. వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి మంచినీళ్ల బావిలో ఉన్న పూడికను తీసేందుకు చర్యలు తీసుకోవాలని గర్రెపల్లి గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎనమల్ల రమేష్, దొకిడి తిరుపతి, వేముల రమేష్ బాబు, సుంక సంపత్,శోభ,లక్ష్మి, నరసమ్మ,వెంకటస్వామి,తదితరులు ఉన్నారు.




# పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**ధర్పల్లి, విశాల భారతి:** నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం బస్వా గార్డెన్స్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండలానికి చెందిన చిలుక రాజేశ్వర్ నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం సహాయక కార్యదర్శిగా ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా చిలుక రాజేశ్వర్ మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతో జిల్లా సహాయక కార్యదర్శి పదవి కట్టబెట్టినందుకు తాను ఎల్లప్పుడూ పద్మశాలి కుల బంధువులకు రుణపడి ఉంటానని ఎల్లవేళలు తాను సంఘం అభివృద్ధికి తోడుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి పద్మశాలి సంఘం అధ్యక్షుడు పాము నారాయణ, గౌరవ అధ్యక్షులు జక్కుల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కేదారి నారాయణ, కోశాధికారి డాక్టర్.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతంలో జింక మృత్యువాత

- **తిరుమలాయగుట్ట సమీపంలో జింక ఆనవాళ్లు**



**వనపర్తి, విశాల భారతి::** వనపర్తి పట్టణ శివారులోని అటవీ ప్రాంతంలో తిరుమలాయగుట్టకు వెళ్లే మార్గమధ్యంలో జింక మృత్యువాత పడిపోయింది. ఇట్టి విషయాన్ని వాహదారులు జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ కు సమాచారం అందజేశారు. దీంతో అటవీశాఖ సంబంధిత అధికారి సమాచారాన్ని జిల్లా అటవీ శాఖ అధికారికి చేరవేశారు. మృత్యువాత జింకను వెంటనే డెడ్ బాడీ తీసుకురావాలని ఆదేశించారు. మృతి చెందిన జింక సహజంగా చనిపోయిందా..! లేక నీటి ఎద్దడికి చనిపోయిందా...! ఏదైనా వాహనాలు గుద్దింటాయా అని పలు అనుమానాలకు దరితిస్తున్నాయి. ఎండ తీవ్రత వల్ల జింక మృతి చెంది ఉంటుందని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. మూగజీవులు ఇలా చనిపోవడం ప్రకృతి మనగడకు విఘాతం కలుగుతుందని పలువురు భావిస్తున్నారు.




# వాసవి క్లబ్ గోల్డెన్ స్టార్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**కల్వకుర్తి, విశాల భారతి:** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు సమాజంలోని అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్నాయని వాసవి క్లబ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు అన్నారు. శనివారం రాత్రి హైదరాబాద్లోని ఎన్ విలేజ్ హోటల్లో వాసవి క్లబ్ గోల్డెన్ స్టార్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా నిర్వహించారు. క్లబ్ గవర్నర్ సూరిశెట్టి నరసింహ నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షునిగా వీరభద్రరావు, కార్యదర్శిగా రవీందర్, కోశాధికారిగా ఆనంద్ కుమార్ ప్రమాణ స్వీకరణ చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూలూరు రఘు, కల్మిచెర్ల రమేష్, బెజుగం రమేష్, వడకట్టు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రతలతో ప్రజలు అప్రమత్తగా ఉండాలి



**వనపర్తి, విశాల భారతి :** జిల్లాలో ఎన్నడూ లేని విధంగా ఎండలు వడగాల్పులు వీస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. అత్యవసర పనులు ఉంటే తప్ప మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు బయట తిరగవద్దని, క్రమం తప్పకుండా మంచినీరు తాగుతూ ఉండాలని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు ఎండల్లో బయటికి వెళ్లవద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆశా, అంగన్వాడీ కార్యకర్తల వద్ద ఒ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. రాబోయే రోజుల్లో వడగాల్పులు తీవ్రత అధికమయ్యే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున జిల్లా ప్రజలు వడదెబ్బ సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



# రేగా మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయి

- **కర్మఫలం రేగాను వెంటాడింది**
- **కాంగ్రెస్ పినపాక మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం**

**పినపాక, విశాలభారతి :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీ ఆర్ఎస్ పార్టీ మొత్తం ఖాళీ అయిందని, పొంగులేటి శబదం నేడు నిజమయిందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం అన్నారు.ఆదివారం పినపాక మండలం ఈ. బయ్యారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తుక్కుగూడ జన జాతర సభను విజయవంతం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, శ్రేణులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శబదం చేసిన విధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కరంటే ఒక్కరిని అసెంబ్లీ గేటు తాకానివ్వను అనే మాటను సంపూర్ణం చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఒక్కగాని ఒక్క భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తెల్లం వెంకట్రావుపై అనర్హత వేటు వెయ్యాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, రేగా కాంతారావు మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఉందని ఎద్దేవా చేశారు. ఆనాడు మీరు కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళినప్పుడు మీకు ఏ పార్టీ అనర్హత వేటు వేశారని అసలు మీరు మీపై అనర్హత వేటు వేసుకునే దుస్థితికి తీసుకొచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నానన్నారు. కర్మఫలం ఎప్పటికీ తిరిగి వెంటాడుతుందని ఆనాడు మీరు చేసిన కర్మఫలం నేడు పినపాక ప్రజలు మీకు ఆ కర్మ ఫలితాన్ని రుచి చూపించారని, ఇకనైనా మీ పద్ధతి మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడుముల లక్ష్మీ రెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కృష్ణంరాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ పీఎంగా నరేంద్ర మోడీ..

- **భరత్ ప్రసాద్ ని గెలిపించుకొని మోడీకి గిఫ్ట్ ఇస్తాం**
- **బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చురామ్**

**వనపర్తి, విశాల భారతి:**హ్యాట్రిక్ పిఎంగా మరోసారి మోదీని గెలిపించుకొని తీరుతామని, నాగర్ కర్నూల్ పార్లమెంటు సిగ్మెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించి మోడీకి గిఫ్ట్ ఇస్తామని బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రామ్ అన్నారు. పట్టణంలోని టీచర్స్ కాలనీ 26 వార్డులోని విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చు రాము ముఖ్యఅతిథిగా పాల్గొని "లాబర్ది సంపర్క అభియాన్"అంటే కేంద్రంలో నుండి నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 26 వార్డు టీచర్స్ కాలనీలో కేంద్ర ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన లబ్ధిదారులను కలవడం జరిగిందని.. అందులో భాగంగా "PM సూర్య ఘర్ బిజ్లి యోజన" పథక లబ్ధిదారుడైనటువంటి వనపర్తి మోహన్ రావు ఇంటికి వెళ్లి జరిగిందని వారు 3KW సూటబుల్ పై కప్పు సోలార్ ప్లాంట్ సామర్థ్యం గల పైకప్పును పెట్టడం జరిగింది. దీనికి ఖర్చు మొత్తం 2,17,000 రూపాయలు 40% సబ్సిడీ పోను 1,54,000 రూపాయలకు ఖర్చు అయిందని చెప్పారు. ప్రతి ఇంటిపైన సోలార్ పెట్టుకునేవారు అప్లై చేసుకోవాలని చెప్పారు. కేంద్రం నుండి 18 కుల వృత్తుల వారికి దాదాపు 2000మంది కుటుంబాలు అప్లై చేసుకోవడం జరిగింది. వీరికి లక్ష రూపాయల నుండి 3 లక్షల వరకు కేవలం మధ్యతరగతి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి ,మహిళా మోర్చా నాయకురాలు పద్మమ్మ, వనపర్తి పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్, బసవరాజు , పాల్గొన్నారు.






# జగన్మోహన్ రెడ్డి గెలుపు కై పాదయాత్ర

**భద్రాచలం, విశాలభారతి:** వైయస్ జగన్మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రిగా చూడాలని నాగినేని పోలు రెడ్డి పాలెం వైయస్సార్ అభిమానులు జగన్మోహన్ రెడ్డి అభిమానులు ఆదివారం ఉదయం నాగినేని పోలు రెడ్డిపాలెం రామాలయం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దగ్గర నుంచి మొదలుకొని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం వద్దకు వైయస్సార్ జగన్ అభిమానుల పాదయాత్రతో జై జగన్, ఫ్యాను గుర్తుకే ఓటెయ్యాలి, జగన్మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రిగా చూడాలి, అనే నినాదంతో వారు ర్యాలీగా బయలుదేరి 200 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం అనేక పథకాలను రూపొందించారని ఉద్యోగాలను కల్పించారని ఆయన గుర్తు చేశారు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని రెండవసారి ముఖ్యమంత్రిగా చూడాలని నాగినేని పోలు రెడ్డి పాలెం వైయస్సార్ అభిమానులు జగన్మోహన్ రెడ్డి అభిమానులు నాగినేని పోలు రెడ్డిపాలెం రామాలయం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దగ్గర నుంచి మొదలుకొని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం వద్దకు వైయస్సార్ జగన్ అభిమానుల పాదయాత్రతో ర్యాలీ నిర్వహించారు.




# బాంబు పేలుడు ఘటనలో గాయపడ్డ వ్యక్తి మృతి

- **చికిత్స పొందుతూ మృతి చెందిన కోటేశ్వరరావు**

**చిట్యాల, విశాలభారతి:** మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం బాంబు తయారీ కేంద్రంలో పేలుడు సంభవించిన ఘటనలో బాంబుల తయారీ కేంద్రం నిర్వాహకుడు కోటేశ్వరరావు తీవ్రంగా గాయపడటం జరిగింది. చికిత్స నిమిత్తం అతన్ని కామినేని ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి 12 గంటల సమయంలో మృతి చెందటం జరిగింది. తీవ్రంగా గాయపడి రక్తస్రావం కావడం వల్ల మృతిచెందడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి తయారీ కేంద్రాన్ని ఎన్ని రోజుల నుండి నిర్వహిస్తున్నాడు, ఇంటి యజమానికి బాంబుల తయారీ గూర్చి తెలియదా, ఇంకా ఎవరి ప్రమేయమైన ఉన్నదా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గత 20రోజుల క్రితం ఇదే తయారీ కేంద్రంలో పేలుడు ఘటనలో ఒక యువకుడు మహిళకు గాయాలు కావడంతో విషయం బయటికి తెలియకుండా జాగ్రత్తపడి బాధితులకు చికిత్స ఖర్చు నిర్వాహకుడే(మృతుడు) బరించినట్టు సమాచారం. కానీ చివరికి తాను నిర్వహిస్తున్న తయారీ కేంద్రంలో జరిగిన ఘటనలో తానే మరణించడం జరిగింది.



# పాఠశాలలో విద్యార్థులను పెంచాలి

- **అలుగుబెల్లి నర్సిరెడ్డి ఎమ్మెల్సీ**

**సూర్యాపేట, విశాలభారతి:** తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచుటకు ప్రభుత్వము, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. ఆదివారం టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు నన్నెబోయిన సోమయ్య అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచుటకు తీసుకోవాల్సిన చర్యలపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో ప్రతి సంవత్సరము విద్యార్థుల సంఖ్య నమోదు తగ్గి పోతున్నదని రాబోయే కొన్ని సంవత్సరాలలో ప్రభుత్వ పాఠశాలలో నమోదయ్యే విద్యార్థుల సంఖ్య జీరో స్థాయికి వచ్చే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచుటకు ఉపాధ్యాయులు ,ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వము ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్ ,పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.ఏ మంగ ,పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు ఆర్ ధనమూర్తి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సంఘటితంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి

- **ప్రతి జర్నలిస్ట్‌కు టీజేఎస్ఎస్ భరోసా కల్పిస్తుంది**
- **జాతీయ అధ్యక్షులు రంగనాయకులు**

**సూర్యాపేట,విశాలభారతి :** సంఘటితంగా జర్నలిస్టులు సమస్యలు పరిష్కరించుకోవాలని, ప్రతి జర్నలిస్ట్‌కు టీజేఎస్ఎస్ భరోసా కల్పిస్తుందని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తెలుగు జర్నలిస్ట్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్‌లో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మృతి చెందిన ప్రతి జర్నలిస్ట్‌కు 20 లక్షలను ఇన్సురెన్స్ ద్వారా అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా అంబులెన్స్ ఖర్చులు, మట్టి ఖర్చులతో సహా అందజేస్తున్నట్లు తెలిపారు. సభ్యత్వం తీసుకొని సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా మదూరి బ్రహ్మచారి, ఉపాధ్యక్షులుగా మామిడి శంకర్, కార్యవర్గ సభ్యులుగా పడిసిరి వెంకట్, వెలగాని మహేష్‌ను ఎన్నుకున్నారు. అంతకుముందు రంగనాయకులును పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ణాకర్, సహాయ కార్యదర్శులు గడ్డం సత్యనారాయణ, గిలకత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీలో చేరిన యువత

**చిట్యాల, విశాలభారతి:** భువనగిరి బిజెపి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ సమక్షంలో చిట్యాల మున్సిపాలిటీ కి సంబంధించిన బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పార్లమెంట్ ఎస్సీ మోర్చా కో ఇంచార్జ్ మాస శ్రీనివాస్ నాయకత్వంలో 98వ బూతు అధ్యక్షులు బానుక ఉదయ్ ఆధ్వర్యంలో యువత భారీగా బిజెపి లో చేరడం జరిగింది. బెల్లి నరేష్, నాతి మధు, బిల్లపాటి అశోక్, గోడల శివ, గోడల చందు, బిల్లు పాటి కిరణ్ బిల్లుపాటి శివ పోలోజ్ పవన్ మెడిగా శివమణి గోగికారి చరణ్ కొంపెల్లి సంపత్ తదితరులను ఎంపీ అభ్యర్థి నర్సయ్య గౌడ్ బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని నరేంద్ర మోడీచేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన ఎన్నో అభివృద్ధి చేపట్టారని సంక్షేమ అభివృద్ధిని చూసిప్రజలు బిజెపిని గెలిపిస్తారని అన్నారు.




# బిజెపి దేశప్రజల ఐక్యతను విచ్చిన్నం చేస్తుంది

- **సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు**

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చౌటుప్పల మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎండి పాషా అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ చెరుపల్లి సీతారాములు హాజరైనారు. తదనంతరం వారు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు సిపిఎం పార్టీ అభ్యర్థిగా కామ్రేడ్ ఎండి జాంగిర్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత రెండు టర్మలు అధికారంలో ఉండి తాను ఎన్నికల్లో ప్రకటించిన వాగ్దానాలను అమలు చేయక రైతాంగం పై నల్ల చట్టాలు తీసుకొచ్చి వందలాదిమంది రైతుల చావులకు కారణమయ్యారని అదేవిధంగా ప్రతిపక్ష పార్టీలపై ఈడి దాడులు సిబిఐ దాడులు నిర్వహిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అవినీతిపరులు బిజెపి పార్టీలో చేరంగనే వారిని నీతిపరులుగా ప్రకటిస్తూ మరియు ఎన్నికల్లో ఎలక్ట్రోల్ బాండ్ల పేరుతో వేలకోట్ల రూపాయల ధనాన్ని అవినీతిపరుల నుండి తీసుకొని ఎన్నికల ముందు నల్లధనాన్ని బయటకు తీస్తానని ప్రతి ఒక్కరి ఖాతాలో పదిహేను లక్షల రూపాయలు జమ చేస్తామని వాగ్దానాలు గుర్తించిన బిజెపి మతోన్మాదం పేరుతో దేశ ప్రజల ఐక్యతను విచ్చిన్నం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవ్వారి రామేశ్వరి, మున్సిపల్ ఫోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్ కుమార్, పార్టీ మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల ధర్మయ్య నాయకులు బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీనివాస్,గోష్క కరుణాకర్, బొడ్డు రాజు గౌడ్, నెల్లి కంటి నరసింహ, బాతరాజు దశరథ, బొమ్మ కంటి కృష్ణ చంద్రయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ తన భాషను మార్చు కోవాలి

**నేరేడుచర్ల, విశాలభారతి:** మాజీ మంత్రి కేటీఆర్ తన భాషను మార్చుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు ఆయన నేరేడుచర్ల మండల కేంద్రంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం లో ఆయన ప్రసంగిస్తూ అధికారం కోల్పోయిన ఫ్రస్టేషన్లో రాష్ట్ర ముఖ్యమంత్రిని గుంపు మేస్త్రీ అని, సాక్షాత్తు భారత ప్రధానమంత్రిని తాపీ మేస్త్రీ అని కేటీఆర్ సంబోధించడం ఆయన అవివేకానికి మితిమీరిన పొగరుబోతుతనానికి నిదర్శనం అని, అసలు రాజకీయాల్లో అభ్యంతరకర భాషను ఉపయోగించడం మొదలుపెట్టింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఆయన రాజకీయ వారసుడిగా కేటీఆర్ దాన్ని కొనసాగిస్తున్నారని దానిని సభ్య సమాజం క్షమించదని, ఒక్కసారి ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన ప్రధానమంత్రిని తాపీ మేస్త్రీగా పోల్చడం సమంజసమేనా అని ఆయన అన్నారు.



# దాతృత్వంలో తండ్రి మించిన తనయుడు

- **మసీదులో మూడు లక్షల వ్యయంతో ఉజు ఖానా నిర్మాణం**
- **ఆసిఫ్ ను అభినందిస్తున్న ముస్లింలు**

**సూర్యాపేట, విశాలభారతి :** ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరు అన్న అనగానే నేనున్నానంటూ ఆపన్న హస్తం అందిస్తున్న ఐదో వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ ఎస్కే భాషా మియా ప్రజల మన్ననలు పొందుతున్న విషయం విదితమే. ఇతడిలాగే తన తనయుడు ఆసిఫ్ తండ్రికి మించిన తనయుడిగా సేవా కార్యక్రమాల్లో ముందుకు దూసుకుపోతున్నడు. రంజాన్ మాసంను పురస్కరించుకొని తన తండ్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఐదవ వార్డు దురాజ్పల్లిలోని మసీదులో ముస్లిం సోదరుల సౌకర్యార్థం తన నానమ్మ ఎస్ కే ఖాజా బీ జ్ఞాపకార్థం రూ. 3 లక్షల వ్యయంతో వుజూ ఖానా (నమాజ్ కు ముందు ముస్లిం సోదరులు కాళ్లు చేతులను శుభ్రం చేసుకుని స్థలం) ను తన సొంత డబ్బులతో నిర్మాణం చేశారు. ఆదివారం సాయంత్రం సూర్యాపేట నియోజకవర్గ ముస్లిం మత గురువు అత్తర్ మౌలానా, ఖలీల్ సాబ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మసీదు అభివృద్ధి కోసం పాటుపడుతున్న భాష మీ కుటుంబానికి అల్లా అన్నివేళలా అండగా నిలవాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో మసీదును మరింత అత్యాధునికంగా అభివృద్ధి చేసేందుకు అల్లా వారికి శక్తిని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత పెద్ద గయాజ్ సాబ్, కౌన్సిలర్ భాషా మియా, ఎస్కే సైదా మియా, ఎస్కే నాగులు, పఠాన్ నాగులు, పఠాన్ అజ్గార్, పఠాన్ సైది, ఎస్కే యూసుఫ్, ఎస్కే మహమూద్, ఎస్కే షరీఫ్, పఠాన్ ఇమాం సాబ్, ఎస్కే ఖమర్ పాషా, మజీద్ కమిటీ సభ్యులు తదితరాలు పాల్గొన్నారు.



# కష్టజీవుల హక్కుల కోసం పోరాడాలి

- **తూము మల్లయ్య సంస్మరణ సభలో**
- **సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య**

**మరిపెడ, విశాలభారతి:** ఎర్రజెండా ఆధ్వర్యంలో కష్టజీవుల హక్కుల కోసం కడవరకు పోరాడిన వ్యక్తి తూము మల్లయ్యఅని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు. మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో తూము మల్లయ్య సంస్మరణ సభ ఆదివారం జరిగింది. ఈ సభకు మండల కార్యదర్శి దుండి వీరన్న అధ్యక్షత వహించాగా అలవాల వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూము మల్లయ్య కార్మికుల హక్కుల సాధనకు పోరాడారని పేర్కొన్నారు. అంగన్వాడి, ఆశ, కార్మిక, కర్షక, ఉద్యోగ ,ఉపాధి కూలీల హక్కుల కోసం ఎర్రజెండా ఆధ్వర్యంలో జరిగే పోరాటంలో ముందుగా నడిచారన్నారు. తన ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోయినా హాస్పిటల్లో ఉండి కూడా ఎర్రజెండా పోరాటాలు నిర్వహణ పై ఆరా తీసే వారని తెలిపారు. దోపిడీ లేని సమాజం రావాలని నిరంతరం కోరుకునే వారిని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిపీ (ఎం) జిల్లా నాయకుడు గునిగంటి మోహన్, బోల్లం అశోక్, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు అవుల మల్లయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య,సిపిఎం మరిపెడ మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న, నందిపాటి వెంకన్న, కందాల రమేష్ పాల్గొన్నారు.



## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

- **రూ. 10.50 లక్షల విలువైన గంజాయి పట్టివేత.**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి ని మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు వల పన్ని పట్టుకున్నారు.ఆదివారం ఉదయం కొల్లూరు ఔటర్ టోల్ గేటు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా బానోతు లక్ష్మణ్ వద్ద 32 కిలోల గంజాయి పట్టుబడింది. నిండితుడి వద్ద పట్టుబడిన గంజాయి ఒక్కోటి 2 కిలోల బరువున్న 16 గంజాయి ప్యాకెట్లు లభించాయి. వాటి విలువ సుమారు రూ.10.50 లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్దకు చెందిన లక్ష్మణ్ పటాన్ చెరు పరిధిలోని బానురు వెలిమలలో నివాసం ఉంటూ గంజాయి వ్యాపారం చేస్తున్నాడు. ఔటర్ రింగు రోడ్డు మీదుగా ఐటీ కారిడార్ కు గంజాయి చేరవేస్తుండగా పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు.





## మల్కాజ్గిరిలో కాంగ్రెస్ అభ్యర్థికి లక్ష మెజార్టీ రావాలి

- **బండి రమేష్**
- **మేనిఫెస్టో లో మహిళలకు ప్రాధాన్యత**
- **రామున్ని రాజకీయాల్లోకి లగొద్దు**

**- పట్నం రినీష్**

**కూకట్ పల్లి,విశాలభారతి:** మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్క్ లక్ష మెజార్టీ సాధించి విజయడంక మోగిస్తుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ దీమా వ్యక్తం చేశారు.ఆదివారం బాలనగర్ లోని పార్టీ కార్యాలయంలో మహిళా కార్యకర్తలతో, బాలానగర్ డివిజన్ నాయకులతో సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేసీఆర్ హయాంలో 10 సంవత్సరాలు తెలంగాణ ప్రజలను ఎలా మోసం చేశారో ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని పేద ప్రజలకు అన్యాయం చేశారని ఆరోపించారు.దీనితో ప్రజలు ఆయన్ని ప్రతిపక్షానికే పరిమితం చేశారని ధ్వజమెత్తారు. ఇక బీ ఆర్ ఎస్ నేతల బాగోతం ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ కమిటీల్లో ప్రాధాన్యత ఇస్తామన్నారు. కార్యకర్తలందరూ కలిసికట్టుగా సమన్వయం చేసుకుంటూ పార్టీ విజయానికి, అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు సూచించారు.ఇక తుక్కుగూడలో జరిగిన జనజాతర సభలో రాహుల్ గాంధీ ఆవిష్కరించిన కాంగ్రెస్ మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేశారన్నారని,పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి పట్నం సునీత తనయుడు రినీష్ వివరించారు.బీజేపీ పై పరోక్షంగా మాటల తూటలు పెల్చారు. రాముని రాజకీయాల్లోకి, మతంలోకి లాగవద్దన్నారు చురకలు పెట్టారు. ప్రతి సంవత్సరం ప్రతి మహిళలకు లక్ష రూపాయలు ఇస్తామని, చదువుకునే విద్యార్థినిలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం, వంటి పథకాలు కాంగ్రెస్ మేనిఫెస్టో లో పొందుపరచడం గొప్ప విషయం అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా, మహిళా నేతగా మల్కాజిగిరి నుంచి భారిలో నిలిచినా పట్నం సునీతా రెడ్డిని గెలిపించాల్సిందిగా ఆయన ఓటర్ల కు,కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, పుష్ప రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యా కాల్ చేయండి

- **బోడుప్పల్ లో14420 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**
- **కమిషనర్ రామలింగం**



**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ లో నీటి సమస్య ఉంటె టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయండి అని కమిషనర్ రామలింగం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు సక్రమంగా సరఫరా అయ్యేందుకు బోడుప్పల్ నగరపాలక సంస్థ కార్యాలయం నగర ప్రజలకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని, ప్రస్తుతం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో త్రాగునీరు సరఫరా సక్రమంగా జరుగుతుంది. కానీ కొన్నిచోట్ల అభివృద్ధి పనుల కారణంగా అక్కడక్కడ మంచినీటి పైపులైనులు పగలడం, లీకేజ్ కావడం వలన నీటి సరఫరాలో కొంత జాప్యము జరుగుతుందనీ ఈ నేపథ్యంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కార్యాలయం టోల్ ఫ్రీ నెంబర్ ను అందుబాటులోకి తెచ్చామని, తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తిన సూచించబడిన టోల్ ఫ్రీ నంబర్ 14420 లేదా పౌర సేవ కేంద్రం నెంబర్ 04027215959 ను ఉపయోగించుకోవాలని ఒక ప్రకటన ద్వారా కమీషనర్ రామలింగం తెలిపారు. కావున ఇట్టి అవకాశమును సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.





## క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

- **కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరు,విశాలభారతి:** క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ పటన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ సాయి అంబికా కాలనీలో అమీన్ పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రటరీ రమేష్ ఆధ్వర్యంలో మార్చ్ 23వ తేదీన ప్రారంభమైన క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ఫైనల్స్ మ్యాచ్ జరిగింది. ముగింపు సమావేశానికి కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. పోటీల్లో విజయం సాధించిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడలతో అనేక లాభాలు ఉన్నాయని ఆయన తెలిపారు.

**బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు..**

జిన్నారం మండలం మాదారం గ్రామంలోని సుదర్శన్ బృందం సభ్యులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ వారిని కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు.



## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ జన్ను ఆరోగ్యం

**సైదాపూర్, విశాల భారతి:** మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో ఎన్నికల నేపథ్యంలో ఎస్ఐ జన్ను ఆరోగ్యం ఆదివారం సాయంత్రం వాహనాలను తనిఖీ చేసి, వాహన పత్రాలను పరిశీలించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఎస్ఐ ఆరోగ్యం మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వాహనాల ధృవపత్రాలు ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన,మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కేంద్ర బలగాలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ గూటికి కీసర ఎంపిపి

- **మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ.**

**విశాలభారతి,కీసర:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ సమక్షంలో కీసర ఎంపిపి మల్లరపు ఇందిరా లక్ష్మి నారాయణ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ధి సుధీర్ రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షుడు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ తోట కూర జంగయ్య ఇటీవల కీసర ఎంపిపి ఇందిరా లక్ష్మి నారాయణ నివాసంలో కలిసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అధికార పార్టీ బిఆర్ఎస్ లో ఉన్న మండల నిధులతో మండలానికి ఎలాంటి అభివృద్ధి చెలేకపోయనని ఎంపిపి చాలా సార్లు బాధపడ్డనని అన్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డికి ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ ప్రజా పాలనలో చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చానని అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ళ కృష్ణ యాదవ్,సీనియర్ యకులు శివలింగల శ్రీనివాస్ గౌడ్ తదతరులు ఉన్నారు.



## మెదక్ గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి

- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
- **సీఎంను కలిసిన నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరు,విశాలభారతి:** మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఆదివారం మంత్రి కొండ సురేఖతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.తుక్కుగూడలో జరిగిన జనజాతర సభ విజయవంతానకి మెదక్ పార్లమెంటు నుంచి భారీగా జన సమీకరణకు సాహకరించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. సభను విజయవంతం చేసిన స్ఫూర్తితో ప్రజలలోకి వెళ్లాలని సూచించారు. నాయకులందరితో ఐక్యంగా కలిసి ముందుకు వెళ్లి పక్క ప్రణాళికతో ప్రచారం చేయాలని కోరారు. మెదక్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.



## కాంగ్రెస్ లో చేరిన కార్పొరేటర్

- **బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి.**

**మేడిపల్లి,విశాలభారతి:** మేడిపల్లి డివిజన్ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పీర్జాదిగూడ 3వ డివిజన్ కార్పొరేటర్ బైటింటి శారదఈశ్వర్ రెడ్డి తెలిపారు. మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,బి బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ అధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరిన బైటింటి శారదఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...డివిజన్ అభివృద్ధి కొరకే కాంగ్రెస్ పార్టీలో చేరానని,అభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ ఫలాలను డివిజన్ ప్రజలకు అందేలా కృషి చేస్తానని అన్నారు.



## ప్రతి మనిషికి వ్యాయామం తప్పనిసరి

- **డాక్టర్ కృష్ణ చైతన్య రావు**

**కూకట్ పల్లి,విశాలభారతి:** వరల్డ్ హెల్త్ డే సందర్భంగా కూకట్ పల్లిలోని మై హెల్త్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం 5కే మాథరన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాల్గొని జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాక్స్ హెల్త్ హాస్పిటల్ డైరెక్టర్ కృష్ణచైతన్యరావు మాట్లాడుతూ ప్రస్తుత మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి మనిషి ఆరోగ్యపరంగా గుండె సమస్యలు కిడ్నీ సమస్యలు,మహిళలు గైనకాలజీ సమస్యలతో బాధపడుతున్నారని వాటిని అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ ప్రతిరోజు వ్యాయామాలు చేయాలన్నారు. పరుగెత్తడం వల్ల బయకాయం నుంచి తప్పించుకునే అవకాశం ఉందని తెలిపారు. డాక్టర్ స్నేహా రెడ్డి మాట్లాడుతూ గుండె సమస్యలు కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారని, దానికి కారణం ఎలాంటి వ్యాయామం చేయకుండా ఉండడం వల్ల బరువు పెరిగి సమస్యలు ఎదురవుతున్నాయని, ప్రతిరోజు వ్యాయామం చేయడం, రన్నింగ్ చేయడం వలన సమస్యల ను నిర్మూలించవచ్చన్నారు. దానికి అనుగుణంగానే వరల్డ్ హెల్త్ డే సందర్భంగా మై హెల్త్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 5కె రన్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో 5కే రన్ లో గెలిచిన డాక్టర్ కిరణ్, శ్రీనివాసులకు మెడల్ అందజేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ,డాక్టర్ జయంత్ రెడ్డి, డాక్టర్ ప్రేమ్ కుమార్ రెడ్డి, అన్వేష్ చౌదరి, భాస్కరరావు, శిరీష తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సేవకై సొంత గూటికి

- **కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి.**

**మేడిపల్లి,విశాలభారతి:** మేడిపల్లి అభివృద్ధి కొరకు,ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో పార్టీ మారినట్లు పీర్జాదిగూడ 26వ డివిజన్ కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరిఅంజిరెడ్డి తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,బి బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ అధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పప్పుల స్పందిస్తూ...వార్డు మెంబర్,ఎంపీటీసీ ,కార్పొరేటర్ గా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు ఇంకా సేవ చేయాలంటే అది అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానని అన్నారు.తన రాజకీయ జీవితమంతా కాంగ్రెస్ పార్టీతోనే ముడిపడి ఉందని,పరిస్థితుల ప్రభావం వలన ఆనాడు పార్టీ మారినా నేడు సొంత గూటికి చేరటం సంతోషంగా ఉందని అన్నారు.




## రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

- **భువనగిరిలో కాంగ్రెస్ గెలుపు ఖాయం**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**

భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ కు కంచుకోట అని, పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం పార్టీ గెలుపు ఖాయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధి తొర్రురులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి ఆ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. మతతత్వ బీజేపీ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మొద్దని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు శాయశక్తులా కృషి చేయాలని సూచించారు. అలాగే రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, తెలంగాణలో అత్యధిక ఎంపీ సీట్లు గెలిచి రాహుల్ కు బహుమతిగా ఇస్తామని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేల్, బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, విజయ రమణారెడ్డి, నాయకులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## అక్టోబర్‌లో రానున్న 'వేట్టయాన్'

సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ పాత్రలో జై భీమ్ ఫేమ్ టీ.జే. జ్ఞానవేల్ దర్శకత్వంలో 'వేట్టయాన్' అనే సినిమా రాబోతోంది. ప్యాన్ ఇండియన్ రేంజ్‌లో ఎన్నో ప్రముఖ చిత్రాలను నిర్మిస్తున్న లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ మీద సుభాస్కరన్ భారీ ఎత్తున ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, ఫహద్ ఫాసిల్, రానా దగ్గుబాటి, మంజు వారియర్ వంటి భారీ తారాగణం నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా మీద అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి ఓ అప్డేట్ ఇచ్చారు. వేట్టయాన్ మూవీని ఈ ఏడాది అక్టోబర్‌లో విడుదల చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఈ మేరకు రిలీజ్ చేసిన పోస్టర్ అభిమానుల్ని ఆకట్టుకుంటోంది. ఈ పోస్టర్‌లో రజినీ స్టైల్, ఆ నవ్వు, ఆ గన్ను పట్టిన విధానం, ఆ హెయిర్ స్టైల్ అన్నీ కూడా అభిమానులను మెప్పించేలా ఉన్నాయి. ఇక ఈ చిత్రం అక్టోబర్‌లో విడుదల కానుందని ప్రకటించడంతో దసరా పోటీ రసవత్తరంగా మారేట్టు కనిపిస్తోంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఎస్.ఆర్. కతీర్ ఐ.ఎస్.సి సినిమాటోగ్రఫర్‌గా, ఫిలోమిన్ రాజ్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

## నేడు పుష్ప -2 ద రూల్ టీజర్

ప్రపంచవ్యాప్తంగా సినిమా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న చిత్రం పుష్ప-2 ది రూల్. పుష్ప ది రైజ్‌తో ప్రపంచ సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకోవడమే ఇందుకు కారణం. ఈ చిత్రంలో ఐకాన్‌స్టార్ నటనకు, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభకు అందరూ ఫిదా అయిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఇద్దరి కలయికలో రాబోతున్న పుష్ప-2 ది రూల్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆకాశమే హద్దుగా అంచనాలు వున్నాయి. ఏప్రిల్ 8న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 8న 11:07 నిమిషాలకు ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేస్తున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఓ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను ఆదివారం విడుదల చేశారు మేకర్స్. ఈ స్టిల్‌లో అల్లు అర్జున్ ఎంతో ఫెరోషియస్‌గా, పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నాడు. ఈ సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గా విడుదల చేయనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే. రేపు పుట్టినరోజు జరుపుకోనున్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్‌కు ఈ సంవత్సరం ప్రత్యేకమైనదిగా చెప్పకోవచ్చు. ఈ సంవత్సరం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కెరీర్ లొతో పాటు తెలుగు వారికి గర్వకారణం గా నిలిచింది. అల్లు అర్జున్ తెలుగు గర్వం అని చెప్పోచ్చు మొట్ట మెదటిసారిగా తెలుగు కథానాయకుడు జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు తీసుకోవడం, మెట్ట మెదటిసారిగా దక్షిణ భారతదేశ నటుడు దుబాయ్ లొ మ్యాడమ్ టుసార్ట్ లో స్టాట్యూ కలగటమే కాకుండా మెదటి తెలుగు నటుడుగా గ్యాలరీ ని ఏర్పాటు చేయటం తెలుగు వారందరికి గర్వకారణం. ఇలాంటి ప్రత్యేకతలు ఈ సంవత్సరంలో సంతరించుకున్నాయి. ఇక త్వరలో పుష్ప 2 తొ మరోక్కసారి ప్రపంచం లోని సినిమా అభిమానులంతా ఒక్కసారి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటవిశ్వరూపాన్ని చూడబోతున్నారు. 90 సంవత్సరాలు తెలుగు సినిమా చరిత్రలొ మొదటిసారి తెలుగు నటుడి నటన చూసేందుకు ప్రపంచ దేశాలన్ని ఎదురుచూస్తున్నాయి.. తెలుగువారందరి గౌరవాన్ని ప్రపంచ శిఖరాన్ని తాకేలా నటించిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కి జన్మదిన శుభాకాంక్షలు.






## ఘనంగా జోష్ సౌత్ ఇండియన్ నంది అవార్డ్స్ -2024

జోష్ సౌత్ ఇండియన్ నంది అవార్డ్స్ కార్యక్రమం హైదరాబాద్ హరిహర కళాభవన్ లో ఘనంగా జరిగింది. తెలుగు చిత్ర పరిశ్రమలోని 24 శాఖలలో ప్రతిభ కనబరిచిన వారికి ఈ అవార్డ్స్ అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బింబిసారా దర్శకుడు వశిష్ట, కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్, నటులు మురళీధర్ గౌడ్, అజయ్ ఘోష్, రచ్చ రవి, మాణిక్, హీరోయిన్ నేహా రెడ్డి, నటులు ప్రొడ్యూసర్ మునఅలీఖాన్, సీనియర్, నటులు అర్జున్ రాజు, తిరుపతి దొరయ్, రెజ్లర్ భువనేశ్వరి అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. బింబసారా డైరెక్టర్ వశిష్ట మాట్లాడుతూ.. తాను చేసిన బింబిసారా మూవీకి బెస్ట్ డైరెక్టర్ గా నంది అవార్డ్స్ రావడం చాలా సంతోషం ఉందని.. ఈ అవార్డ్ ప్రధానం చేసిన "జోష్" సౌత్ ఇండియన్ నంది అవార్డ్స్ చైర్మన్ కి కృతజ్ఞతలు తెలిపారు. కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్ మాట్లాడుతూ... RRR సినిమాలో నాటు నాటు పాటకు గాను ఈ అవార్డ్స్ తీసుకోవడం మర్చిపోలేని అనుభూతి.. ఈ అవార్డ్స్ ప్రధానం చేసిన "జోష్" నేషనల్ ఫిల్మ్ అకాడమీ చైర్మన్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇతర కళాకారులను ప్రోత్సాహించాలని కోరుకుంటున్నానని అన్నారు. అజయ్ గోష్ బెస్ట్ మాట్లాడుతూ.. విలన్ గా పుష్ప సినిమాకు గాను నంది అవార్డ్స్ ఇచ్చిన నిర్వాహకులకు కృతజ్ఞతలు. రెండు తెలుగు ప్రభుత్వాలు చేయలేని ఈ అవార్డ్స్ కార్యక్రమాన్ని ఒక సాధారణ పౌరుడు చేయడం నిజంగా అభినందనీయమన్నారు. సౌత్ ఇండియన్ నంది అవార్డ్స్ చైర్మన్ సంజోష్ మాట్లాడుతూ... తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రతిభ కనబర్చినవాకి రెండు సార్లు జోష్‌టాలెంట్ అవార్డ్స్ ఇవ్వడం జరిగింది. మూడోసారి చాలా ఘనంగా జోష్ సౌత్ ఇండియన్ నంది అవార్డ్స్ కార్యక్రమం విజయవంతం అవడం చాలా అనందంగా ఉంది. ఈ కార్యక్రమానికి వచ్చి సినీ, రాజకీయ ముఖులకు ప్రత్యేక ధన్యవాదాలు. అవార్డ్ గ్రహితలకు శుభాకాంక్షలు. ప్రతి ఏడాది ఈ అవార్డ్స్ ను తమ సంస్థ నుంచి ఇస్తాం అన్నారు. తమ అవార్ట్ ఫంక్షన్ కి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.





## బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ అవార్డ్ గెలుపొందిన నాని హాయ్ నాన్న

నాని, మృణాల్ ఠాకూర్, కియారా ఖన్నా నటించిన "హాయ్ నాన్న", అంతర్జాతీయంగా "హాయ్ డాడ్"గా విడుదలై ప్రతిష్టాత్మక ఏథెన్స్ ఇంటర్నేషనల్ ఆర్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ మార్చ్ 2024 ఎడిషన్‌లో బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌గా అవార్డును కైవసం చేసుకుందని అనౌన్స్ చేయడానికి మేము చాలా సంతోషిస్తున్నాము. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శౌర్యువ్ దర్శకత్వం వహించిన "హాయ్ నాన్న" అద్భుతమైన కథనం, ఆకట్టుకునే పెర్ఫార్మెన్స్, యూనిక్ సినిమాటిక్ విజన్ తో ప్రేక్షకులు, న్యాయనిర్ణేతలను ఆకర్షించింది. ఏథెన్స్ ఇంటర్నేషనల్ ఆర్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో లభించిన ఈ గుర్తింపు నిర్మాతలుగా మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి. అంతర్జాతీయ వేదికపై మా పని యొక్క యూనివర్సల్ అప్పీల్, క్యాలిటీని ధృవీకరిస్తుంది. "ఏథెన్స్ ఇంటర్నేషనల్ ఆర్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'హాయ్ నాన్నా'కి ఈ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా, గౌరవంగా ఉంది" అన్నారు దర్శకుడు శౌర్యువ్. ఈ సందర్భంగా ఆయనకృతజ్ఞతలు తెలిపారు. "సాంస్కృతిక సరిహద్దులను అధిగమించి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులతో కనెక్ట్ అయ్యేలా కథ చెప్పే శక్తిని ఈ విజయం అందించింది. ఫెస్టివల్ నిర్వాహకులకు, జ్యూరీకి, 'హాయ్ నాన్నా'కి ప్రాణం పోసిన మా బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము."అన్నారు. గ్లోబల్ ఫిల్మ్ ఫెస్టివల్ సర్క్యూట్‌లో "హాయ్ నాన్న" అకా "హాయ్ డాడ్"కు లభించిన మద్దతు, ప్రశంసలను చూసి మేము గర్విస్తున్నాము. ఈ అవార్డు ఈ సినిమా నిర్మాణంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరి సమిష్టి కృషికి నిదర్శనం. ఇది మరిన్ని అద్భుతమైన చిత్రాలని అందించడానికి మాకు స్ఫూర్తినిస్తుంది.




## ఏడాది తర్వాత డల్లాస్‌లో తేలిన బ్యూటీ!

క్యాథరిన్ ట్రెసా 'వాల్తేరు వీరయ్య' తర్వాత మళ్లీ కనిపించింది లేదు. ఆ సినిమా విజయం సాధించినా అమ్మడికి అవకాశాలు రాలేదు. అప్పటికే ఫ్లాప్ ల్లో ఉన్న భామకి బాబి-చిరంజీవి పిలిచిమరీ అవకాశం ఇచ్చారు. కానీ ఆ ఛాన్స్ ని మాత్రం అమ్మడు సద్వినియోగం చేసుకోలేకోయింది. సినిమా విజయం సాధించినా ఇంతవరకూ కొత్త ప్రాజెక్ట్ పట్టుకో లేకపోయింది. ముందు నటించిన 'మాచర్ల నియోజకవర్గం' ఫెయిలైనా అంతకు ముందు నటించిన 'బింబిసార'..ఆ తర్వాత చేసిన 'వాల్తేరు వీరయ్య' బ్లాక్ బస్టర్ అయినా ఖాళీగానే ఉంది. 'వాల్తేరు వీరయ్య' రిలీజ్ అయి ఏడాది దాటి పోయింది. ఇంతవరకూ కొత్త సినిమా కి సైన్ చేయలేదంటే? క్యాథరిన్ కెరీర్ ముగింపులో పడ్డట్లేనా? అన్న సందేహాలు మొదలైపోతున్నాయి. పదేళ్ల సినిమా కెరీర్ లో అమ్మడు గ్యాప్ తీసుకుంది కేవలం 2021 లోనే..ఆ తర్వాత మళ్లీ ఎలాంటి గ్యాప్ లు లేకుండా బండి నెట్టుకుంటూ వచ్చింది. కానీ మళ్లీ ఇప్పుడా వ్యవధి పెరిగిపోతుంటేనే అవకాశాలు రావడం లేదనే విమర్శలు మొదలవుతున్నాయి. దీంతో క్యాథరీన్ ఇప్పుడు ఏం చేస్తున్నట్లు? ఎక్కడ ఉంది? అనే సందేహాలు మొదలయ్యాయి. వాల్తేరు వీరయ్య రిలీజ్ తర్వాత క్యాథరీన్ హైదరాబాద్ లోకనిపించింది లేదు. అలాగని ఇతర భాషల్లో ఇప్పుడేవైనా సినిమాలు చేస్తుందా? అదీ లేదు. దీంతో క్యాథరీన్ ఇంటికే పరిమితమైనట్లు కనిపిస్తుంది. కానీ సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గానే ఉందండోయ్. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో కుర్రాకారుని అలరిస్తుంది. ప్రస్తుతం అమ్మడు డల్లాస్ లో ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడ నుంచి ఓ ఫోటో షూట్ ని నెట్టింట షేర్ చేసింది. అందులో అమ్మడు టైట్ ఫిట్ ప్యంట్ లో...మ్యాచింగ్ ఇన్నర్..బ్లూ జీన్స్ షర్ట్ ధరించి బాండ్ బ్యూటీలా రెడీ అయింది. కళ్లకి నల్లటి అద్దాలు ధరించింది. వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది. డల్లాస్ గ్రీనరీ అందాల మధ్యలో ఓ చిన్న చెరువు...ఆ గట్టున క్యాథరీన్ హోయలు నెట్టింట నెటి జనులతో ఆహా అనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ గా మారాయి.

## మే 3న శబరి విడుదల

విలక్షణ నటి వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన పాన్ ఇండియా సినిమా 'శబరి'. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో రూపొందింది. మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. మహర్షి కూండ్ల చిత్ర సమర్పకులు. అనిల్ కాట్జ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మే 3న సినిమా విడుదల చేయనున్నట్లు నిర్మాత తెలిపారు. చిత్ర నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మాట్లాడుతూ ''సరికొత్త కథాంశంతో తీసిన సినిమా 'శబరి'. కథ, కథనాలు ఇన్నోవేటివ్ గా ఉంటాయి. స్ట్రాంగ్ ఎమోషనల్ థ్రిల్లర్ చిత్రమిది. వరలక్ష్మి శరత్ కుమార్ గారితో సినిమా చేయడం సంతోషంగా ఉంది. ఇప్పటి వరకు ఆమె నటించిన సినిమాలకు పూర్తి భిన్నంగా ఉంటుందీ సినిమా. ముఖ్యంగా ఆమె నటన 'వావ్' అనేలా ఉంటుంది. తెలుగు, తమిళ వెర్షన్స్ ఫస్ట్ కాపీ రెడీ అయ్యింది. అవుట్ పుట్ పట్ల మేం చాలా హ్యాపీగా ఉన్నాం. సినిమా మాకు అంతలా నచ్చింది. మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో పోస్ట్ ప్రొడక్షన్ పనులు సైతం పూర్తి అయ్యాయి. 'వరల్డ్ ఆఫ్ శబరి' పేరుతో విడుదల చేసిన వీడియోకి మంచి రెస్పాన్స్ వచ్చింది. మే 3న పాన్ ఇండియా రిలీజ్ చేస్తున్నాం. అన్ని భాషలు, అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే చిత్రమిది'' అని చెప్పారు.



## ఏప్రిల్ 19న 'శశివదనే'

'పలాస 1978' ఫేం రక్షిత్ అట్లూరి కోమలీ హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న చిత్రం 'శశివదనే'. గౌరీ నాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్.వి.ఎస్.స్టూడియోస్ బ్యానర్స్‌పై అహితేజ బెల్లంకొండ, అభిలాష్‌రెడ్డి గోడల నిర్మిస్తున్నారు. గోదావరి నేపథ్యంలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ సినిమాకు సాయి మోహన్ ఉబ్బర దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 19న ఈ చిత్రాన్ని భారీ ఎత్తున విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్, సాంగ్స్‌కు ప్రేక్షకుల నుంచి ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. దీంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో 'శశివదనే' సినిమా నైజాం ఏరియా పంపిణీ హక్కులను ప్రముఖ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ ఎల్ఎల్‌పి సంస్థ దక్కించుకుంది. రీసెంట్ టైమ్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలను డిస్ట్రిబ్యూట్ చేసిన మైత్రీ సంస్థ ఇప్పుడు 'శశివదనే' సినిమాను డిస్ట్రిబ్యూట్ చేయనుండటంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.